


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 319, పేజీలు - 08

శుక్రవారం, ఏప్రిల్ 11, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati






## యంగ్ ఇండియా ఈజ్ మై బ్రాండ్

### - సీఎం రేవంత్ రెడ్డి సంచలనం

- రూ.2కే కిలో బియ్యం ఎన్టీఆర్ బ్రాండ్
- ఐటీ అంటే చంద్రబాబు బ్రాండ్
- జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ అంటే వైఎస్ గుర్తుకు వస్తారు
- అలాగే యంగ్ ఇండియా తన బ్రాండ్ అన్న రేవంత్ రెడ్డి
- పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ ముఖ్యమైందన్న రేవంత్ రెడ్డి

**యంగ్ ఇండియా అనేది తన బ్రాండ్ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్టీఆర్ కు రెండు రూపాయలకు కిలో బియ్యం, వై.యస్. రాజశేఖర్ రెడ్డికి జలయజ్ఞం ఎలాగైతే బ్రాండ్ గా మారిందో యంగ్ ఇండియాను తన బ్రాండ్ గా మార్చుకుంటున్నానని సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లామంచిరేవులలోని గ్రేహౌండ్స్ క్యాంపస్ దగ్గర నిర్మించిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** "యంగ్ ఇండియా అనేది తన బ్రాండ్ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్టీఆర్ కు రెండు రూపాయలకు కిలో బియ్యం, వై.యస్. రాజశేఖర్ రెడ్డికి జలయజ్ఞం ఎలాగైతే బ్రాండ్ గా మారిందో యంగ్ ఇండియాను తన బ్రాండ్ గా మార్చుకుంటా" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ గారి సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని గుర్తుచేశారు.నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందని కొనియాడారు.దేశ చరిత్రలో



ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని వెల్లడించారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను

2లో..

## భారత్‌కు చేరుకున్న తహవూర్ రాణా

### - ఎన్ఐఏ కస్టోడియల్ రిమాండ్లో

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ముంబై దాడుల కేసులో కీలక కుట్రదారుడైన తహవూర్ హుస్సేన్ రాణాను అమెరికా నుండి విజయవంతంగా భారతదేశానికి తీసుకొచ్చారు. పాకిస్తాన్ సంతతికి చెందిన 64 ఏళ్ల కెనడియన్ జాతీయుడు గురువారం సాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకు వచ్చారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), యూఎస్ స్కై మార్షల్స్ సీనియర్ అధికారులు ఆయన రక్షణ చూస్తున్నారు. ఢిల్లీలోని పాలం ఎయిర్ పోర్టులో విమానం ల్యాండ్ అయిన వెంటనే 2008 ఉగ్రవాద దాడులకు సంబంధించి రాణాను ఎన్ఐఏ అధికారికంగా అరెస్టు చేసింది. గోధుమ రంగు దుస్తులు ధరించి, తెల్లటి గడ్డం ధరించి, ఎన్ఐఏ సిబ్బంది పక్కన ఉన్న రాణా మొదటి అధికారిక ఛాయాచిత్రాన్ని కూడా ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

**- అరెస్టుపై కీలక ప్రకటన చేసిన ఎన్ఐఏ**

అంతకు ముందు ఎన్ఐఏ తహవ్వూర్ రాణాను తీసుకు వచ్చిన తర్వాత కీలక ప్రకటన చేసింది. 2008 ముంబై




ఉగ్రవాద దాడుల బాధితులకు న్యాయం అందించే దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా ఏజెన్సీ పేర్కొంది. తహవూర్ రాణాను తీసుకు రావడానికి జరిగిన ప్రయత్నాలు నిరంతరం జరిగాయని తెలిపారు. భారత-అమెరికా అప్పగింత ఒప్పందం ప్రకారం ప్రారంభించిన చర్యల ప్రకారం రాణాను అమెరికాలో జ్యుడీషియల్ కస్టడీలో ఉంచారని రాణా ఈ చర్యను ఆపడానికి అన్ని చట్టపరమైన మార్గాలను వినియోగించుకున్నారని ఎన్ఐఏ తెలిపింది. అమెరికా సుప్రీంకోర్టులో కూడా ఎదురు దెబ్బలు తగిలిన తర్వాత భారత్ కు అప్పగించారని తెలిపారు.

2లో..

## కంచ గచ్చిబౌలి భూవివాదంలో బిగ్ అప్‌డేట్

### - కేంద్ర సాధికారిక కమిటీ విచారణ ప్రారంభం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచిన కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూవివాదంలో కీలక అప్‌డేట్ ఇది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్రం జోక్యం చేసుకుంది. అసలేం జరుగుతుందో తెలుసుకునేందుకు కేంద్ర పర్యావరమ, అటవీ శాఖల సాధికార కమిటీ వచ్చింది. క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. వివరాలు నమోదు చేసుకున్న తర్వాత నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించనుంది. సెంట్రల్ ఎంపవర్ కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్‌తోపాటు మరో ఇద్దరు ఈ కమిటీలో ఉన్నారు. ఈ ఉదయం హైదరాబాద్ చేరుకున్న ఈ కమిటీ విచారణ చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల్లో తిరిగి పరిశీలించనున్నారు.



అక్కడి వారితో కూడా మాట్లాడబోతున్నారు. ప్రభుత్వ అధికారులతో కూడా సమావేశంకానున్నట్టు తెలుస్తోంది. కంచగచ్చిబౌలిలోని

2లో..

## పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలి

### - అధికారులతో సీఎం చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూ కేటాయింపుల ప్రతిపాదనకు స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుపై భేటీలో చర్చించారు. ఒప్పందం చేసుకున్న ఇండస్ట్రీస్ ఉత్పత్తిని మొదలు పెడితేనే లక్ష్యాన్ని చేరుకున్నట్లని చంద్రబాబు పేర్కొన్నారు. అదేవిధంగా పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలన్నారు. ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ఏర్పాటు చేయాలని

2లో..

## రామగుండానికి.. గండం

### - పొంచి ఉన్న భూకంపం
### - అప్రమత్తం చేస్తున్న ఈపిక్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రాంతంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని ఒక ప్రకటన ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ఎర్త్‌క్వేక్ రీసెర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ తమ అధ్యయనాల ఆధారంగా రామగుండం పరిసర ప్రాంతాల్లో భూకంపం సంభవించే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. అది కూడా ఏప్రిల్ 10 నుంచి ఏప్రిల్ 17 మధ్యలో ఏ రోజైనా రావచ్చొని పేర్కొన్నారు. ఈ భూకంపం ప్రభావం హైదరాబాద్, వరంగల్, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి వరకు వ్యాపించే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ ప్రకటన తెలంగాణ వ్యాప్తంగా ప్రజల్లో ఒక రకమైన భయాన్ని సృష్టిస్తోంది.

2లో..


## అమరావతి గెలిపిస్తుంది

### - చంద్రబాబు ప్లాన్ అదేనా.?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతి రాజధాని నిర్మాణం పై ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం. ఈ నెల చివర్లో పునర్నిర్మాణ పనులు ప్రారంభించనుంది. అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల్లో నిధుల సమీకరణ భారీగా జరిగింది. ఇకనుంచి నిర్మాణ పనులు ప్రారంభించాలని చంద్రబాబు సర్కార్ చూస్తోంది. 2028 నాటికి అమరావతి నిర్మాణాన్ని ఒక కొలిక్కి తేవాలన్నది చంద్రబాబు వ్యూహం. తద్వారా కూటమి ప్రభుత్వం పట్ల ఒక సానుకూల ఏర్పరచాలన్నది ఒక ప్లాన్. అందుకు తగ్గట్టుగానే నిధుల సమీకరణలో సక్సెస్ అయ్యారు చంద్రబాబు. దాదాపు 45 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో అమరావతి నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. ఈ నెల చివర్లో ప్రధాని నరేంద్ర మోడీ ఈ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. గత అనుభవాల దృష్ట్యా ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నది చంద్రబాబు ప్లాన్.

**- అందరి ఆమోదయోగ్యంతో..**

2014లో అందరి ఆమోదయోగ్యంతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. దాదాపు 32 వేల ఎకరాలను రైతుల నుంచి సమీకరించగలిగారు. అటు రైతుల సైతం స్వచ్ఛందంగా తమ భూములను ఇచ్చారు. అయితే అప్పట్లో ఈ పరిణామాలను ఆహ్వానించారు జగన్మోహన్ రెడ్డి. రాజధానికి ఆ భూమి సరిపోదని మరింత భూమిని సమీకరించాలని సూచించారు కూడా. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం తగినంతగా సహకారం అందించలేదు.



అమరావతి రాజధాని శంకుస్థాపనకు వచ్చిన ప్రధాని మోదీ ఎటువంటి వరం ప్రకటించలేదు. ఈ తరుణంలో రాజకీయంగా బిజెపితో విభేదించింది తెలుగుదేశం పార్టీ. కేంద్ర ప్రభుత్వం నుంచి బయటకు వచ్చేసింది. దాని ప్రభావం అమరావతి రాజధానిపై పడింది. ఆశించిన స్థాయిలో పనులు ముందుకెళ్లలేదు. ఇంతలోనే ఏపీలో అధికార మార్పిడి జరిగిపోయింది.

**- వైసిపి పై వ్యతిరేకతకు అదే కారణం..**

2019లో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం చేసింది.

2లో..

## దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుంది బీఆర్ఎస్ తీరు

### - కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై రఘునందన్ రావు విమర్శలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బీజేపీ నేత, మెదక్ లోక్‌సభ సభ్యుడు రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల

2లో..

## తెలంగాణలో జోరువానలు

### - హైదరాబాద్‌లో కుండపోత - మరో 2 రోజులు ఇదే పరిస్థితి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** క్యూమిలో నింబస్ మేఘాలు, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా జోరు వానలు దంచికొట్టాయి. ఉదయం నుంచి ఎండ మండిపోయాయి. మధ్యాహ్నం 4 గంటల తర్వాత వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అప్పటి వరకు ఉక్కపోత, వేడితో అల్లాడిపోయిన జనం ఒక్కసారిగా చల్లదనం ఆస్వాధించారు. మార్చి మూడో వారం నుంచి వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. ఓవైపు భారీగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతూనే మరోవైపు

2లో..

## ప్రతి చర్య తప్పదు, ఇక ప్రజల్లోనే ఉంటా

### - జగన్ కీలక ప్రకటన

**అమరావతి (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయం వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయటం లేదని ధ్వజ మెత్తారు. పోరుబాటకు సిద్ధం కావాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ప్రజలకు మద్దతుగా కేడర్ తో మమేకం అవుతూ పోరాటాలు చేయాలని సూచించారు. గోడకు కొట్టిన బంతిలా కూటమి పాలన లో నేటి చర్యలను ప్రతిచర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు.

2లో..



## కంచ గచ్చిబౌలి భూముల్లో అరుదైన పక్షులు, జంతువులు, చెట్లు ఉన్నాయి

- చెట్లను కొట్టివేయాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలన్న హరీశ్ రావు
- ఒక్కో చెట్టుకు రూ. 400 డిపాజిట్ చేశాకే కొట్టాలన్న హరీశ్ రావు
- జీహెచ్ఎంసీ 2011లో లక్ష చెట్లను నాటిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కంచ గచ్చిబౌలిలోని భూముల్లో అరుదైన పక్షులు, జంతువులు, వృక్షాలు ఉన్నాయని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు పర్యావరణ, అటవీ శాఖలు కేంద్ర సాధికారిక కమిటీ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)ను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. ఈ నేపథ్యంలో కమిటీతో హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. ఈ భూముల వ్యవహారానికి సంబంధించిన డాక్యుమెంట్లు, విజువల్స్‌తో కూడిన నివేదికను బీఆర్ఎస్ బృందం కమిటీకి అందజేసింది. అనంతరం తెలంగాణ భవన్‌లో

2లో..



# భారత్కు చేరుకున్న తహవూర్ రాణా

**- ఇండియాకు తరలించకుండా ఉండేదుకు అన్ని ప్రయత్నాలు చేసిన రాణా**

అమెరికాలో ఉగ్రవాది తహవూర్ రాణా తొమ్మిదవ సర్క్యూట్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్‌లో అనేక వ్యాజ్యాలు దాఖలు చేశాడు. అన్నింటినీ తిరస్కరించారు. తరువాత అమెరికా సుప్రీంకోర్టులో రిట్ ఆఫ్ సర్టియోరారీ పిటిషన్, రెండు హెబియస్ పిటిషన్లు, అత్యవసర దరఖాస్తును దాఖలు చేశాడు, వాటిని కూడా తిరస్కరించారని ఎన్ఐఏ తెలిపింది. అమెరికా డీఓజె, యూఎస్ స్కై మార్షల్ సాయంతో ఎన్ఐఏ మొత్తం అప్పగింత ప్రక్రియ పూర్తి చేసింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ,యు హోం మంత్రిత్వ శాఖ అమెరికాలోని ఇతర సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని విజయవంతంగా ఉగ్రవాది రాణాను తీసుకు వచ్చేందుకు కృషి చేశాయని ఎన్ఐఏ తెలిపింది.

**- కఠిన శిక్ష విధించాలని అంటున్న ముంబై బాంబు పేలుళ్ల నిందితులు**

2008లో ముంబైలో విధ్వంసకర ఉగ్రవాద దాడులను నిర్వహించడానికి తహవూర్ హుస్సేన్ రాణా డేవిడ్ కోల్మన్ హెడ్లీ అలియాస్ దావూద్ గిలానీ, ఉగ్రవాద గ్రూపుల కార్యకర్తలతో కలిసి లష్కరే తోయిబా, హర్కత్-ఉల్-జిహాదీ ఇస్లామి (హుజీ) పాకిస్తాన్‌కు చెందిన ఇతర సహ-కుట్రదారులతో కలిసి కుట్ర పన్నాడని ఎన్ఐఏ తెలిపింది. ముంబై ఉగ్ర ఈ కుట్రలో రాణా కీలక పాత్ర పోషించినట్లు ఎన్ఐఏ స్పష్టం చేసింది.

## కంచ గచ్చిబౌలి భూవివాదంలో

# బిగ్ అప్‌డేట్

400 ఎకరాల భూములపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే. అక్కడ జరుగుతున్న పనులు ఆపాలని ఆదేశించిన కోర్టు ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ తన పని స్టార్ట్ చేసింది.

**- ఏం జరిగింది? సుప్రీంకోర్టు ఏం చెప్పింది?**

3 ఏప్రిల్ 2025న సుప్రీంకోర్టు ఈ భూముల వివాదంలో కీలక వ్యాఖ్యలు చేసింది. వివాదాస్పద భూముల్లో చెట్లు నరికివేత, చదును చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. హైకోర్టు ఇచ్చిన నివేదిక ప్రకారం కంచ గచ్చబౌలి భూముల్లో చెట్లు నరికివేసినట్టు తేలిందని ఇది చాలా సీరియస్ విషయమని అభిప్రాయపడింది.

# అమరావతి గెలిపిస్తుంది

మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. అమరావతిని శాసన రాజధానిగా పరిమితం చేసి పాలనా రాజధానిగా విశాఖను చేయాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్. మరోవైపు కర్నూలు న్యాయ రాజధానిగా చేసి రాయలసీమ ప్రజలకు సంతృప్తి పరచాలన్నది ఒక వ్యూహం. అయితే మూడు రాజధానుల విషయంలో సైతం జగన్మోహన్ రెడ్డి ముందడుగు వేయలేకపోయారు. అలాగని అమరావతి రాజధానిని కొనసాగించలేకపోయారు. మొత్తానికి గత ఐదేళ్లలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్న విమర్శలను ఎదుర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి. దాని ప్రభావం మొన్నటి ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. అమరావతిని నిర్వీర్యం చేశారన్న కోపం, కసి కోస్తాంధ్రతో పాటు రాయలసీమ జిల్లాల్లో స్పష్టమైంది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తీర్పు వచ్చిందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి.

**- బలమైన సంకల్పంతో..**

అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరాభవం ముమ్మాటికి అమరావతి రాజధాని ఎఫెక్ట్ అని తేలిపోయింది. అందుకే చంద్రబాబు అమరావతి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంకల్పించారు. అందుకు తగ్గట్టుగా పరిస్థితులు కూడా కలిసి వచ్చాయి. తెలుగుదేశం పార్టీ మద్దతుతో కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. దీంతో ఏపీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది ఎన్డిఏ ప్రభుత్వం. అందులో అమరావతి కి కూడా ఎనలేని ప్రాధాన్యం దక్కుతూ వస్తోంది. ఇదే దూకుడుతో అమరావతి రాజధాని నిర్మాణ పనులను ఒక కొలిక్కితేస్తే ప్రజల్లో కూడా ఒక రకమైన సానుకూలత వస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో అమరావతి తమను గెలిపిస్తుందని ఆశాభావంతో ఉన్నారు. చూడాలి మరి ఏం జరగనుందో.?

## పెట్టుబడుల సాధన ఫలితాలు

# క్షేత్రస్థాయిలో కనిపించాలి

చంద్రబాబు అధికారులకు సూచించారు. కొత్తగా రూ.31,167 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. వీటి వల్ల 32,633 ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో 5 సమావేశాలు మాత్రమే నిర్వహించారన్నారు. కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 భేటీలు జరిపినట్లు తెలిపారు. మరోవైపు ఎస్ఐపీబీ ఆమోదించిన అంశాలపై ఈ నెల 16న జరిగే కేబినెట్ భేటీలో చర్చించనున్నారు.

# రామగుండానికి.. గండం

అయితే ఈ భూకంప సూచనలను అధికారిక ప్రభుత్వ వర్గాలు కానీ గుర్తింపు పొందిన శాస్త్రీయ సంస్థలు కానీ ధృవీకరించలేదు. భూకంపాలను కచ్చితంగా ముందుగా అంచనా వేయడం ప్రస్తుత శాస్త్రీయ పరిజ్ఞానంతో సాధ్యం కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇలాంటి ఊహాజనిత సూచనలు చాలా సందర్భాలలో వాస్తవానికి దూరంగా ఉంటాయని వారు చెబుతున్నారు. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు భూకంప జోన్ల ప్రకారం చూసుకుంటే జోన్ 2 అండ్ 3లో ఉన్నాయి. ఈ జోన్లలో భూకంపాలు వచ్చే ప్రమాదం చాలా తక్కువ. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని స్వల్ప భూకంపాలు సంభవించినప్పటికీ వాటి వల్ల ఎలాంటి తీవ్రమైన నష్టం జరగలేదు. రామగుండం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో పెద్ద భూకంపం వచ్చే అవకాశం గురించి అనధికారిక సమాచారం వ్యాప్తి చెందుతున్నప్పటికీ భూకంపాల విషయంలో అప్రమత్తంగా ఉండటం మంచిదేనని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేని సమాచారంపై అనవసరమైన భయాందోళనలకు గురికావద్దని కేంద్ర భారత వాతావరణ శాఖ (ఐఎండీ)కి చెందిన అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల గత చరిత్రను పరిశీలిస్తే ఇక్కడ భారీ భూకంపాలు సంభవించిన దాఖలాలు చాలా తక్కువగా ఉన్నాయి.

కొన్ని అరుదైన సందర్భాలలో సంభవించిన స్వల్ప భూకంపాలు ప్రజలను కొంత భయానికి గురిచేశాయి. 1969లో ప్రకాశం జిల్లాలోని ఒంగోలు ప్రాంతంలో 5.1 తీవ్రతతో ఒక భూకంపం సంభవించింది. ఆ సమయంలో అది రాష్ట్రంలో కొంత ప్రకంపనలు సృష్టించింది. ఆ తరువాత 1998లో తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో 4.5 తీవ్రతతో భూమి కంపించింది. హైదరాబాద్ నగరంలో కూడా 1984, 1999, 2013 సంవత్సరాల్లో చిన్నపాటి భూకంపాలు సంభవించాయి. అయితే వాటి వల్ల ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదు. కేవలం ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అలాగే శ్రీశైలం డ్యామ్ పరిసర ప్రాంతాల్లో కొన్నిసార్లు భూమి కంపించినట్లు రికార్డులు ఉన్నాయి. భూకంపాల రాకను కచ్చితంగా అంచనా వేయడం ఇప్పటికీ శాస్త్రీయంగా సాధ్యం కాదు కాబట్టి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ఎల్లప్పుడూ మంచిది.

# దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుంది బీఆర్ఎస్ తీరు

భూముల అంశంలో దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందని కేటీఆర్, హరీశ్ రావును ఉద్దేశించి అన్నారు. బీఆర్ఎస్ నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో భూములను అడ్డగోలుగా అమ్మేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఇప్పుడు ప్రశ్నిస్తున్న కేటీఆర్, హరీశ్ రావు ఎక్కడకు పోయారని నిలదీశారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) భూములపై ఎందుకు సమీక్ష చేయలేదో చెప్పాలని అన్నారు. హెచ్‌సీయూ రికార్డులలోకి ఎందుకు ఎక్కించలేదని నిలదీశారు. ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. విశ్వవిద్యాలయ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. హెచ్‌సీయూ భూములను కాపాడాలని తాము కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశామని, ఇంచు భూమి పోకుండా విద్యార్థుల తరఫున పోరాడుతామని హామీ ఇచ్చారు.

# తెలంగాణలో జోరువానలు

వర్షం కూడా అదే స్థాయిలో పడుతోంది. అకాల వర్షాలు వేడి నుంచి కాస్త ఉపశమన కలిగిస్తున్నప్పటికీ రైతులు మాత్రం నష్టపోతున్నారు. గత పదిహేను రోజులుగా ఇదే వాతావరణం కనిపిస్తోంది. బుధవారం కొన్ని ప్రాంతాల్లో చిన్నపాటి వర్షం కురిసింది. గురువారం చాలా ప్రాంతాల్లో గాలి వాన బీభత్సం సృష్టించింది.

**- తెలంగాణలో వివిధ జిల్లాల్లో జోరు వాన**

హైదరాబాద్‌లోనే కాకుండా తెలంగాణలోని వివిధ జిల్లాల్లో జోరు వాన కురిసింది. ఆదిలాబాద్, నిజామాబాద్, జయశంకర్ భూపాలల్లి, మేడ్చెల్, ఖమ్మం, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యపేట, మబూబాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, నాగర్ కర్నూల్, మల్కాజ్‌గిరి జిల్లాల్లో జోరు వానలు పడ్డాయి. గాలివాన కారణంగా రైతులకు చాలా నష్టం వాటిల్లింది. ఆయా జిల్లాల్లో వాతావరణ శాఖాధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

**- హైదరాబాద్‌లో వర్షం కురిసిన ప్రాంతాలు**

హైదరాబాద్‌లో కూకట్‌పల్లి నుంచి హయత్‌నగర్ వరకు అన్ని ప్రాంతాల్లో జోరు వాన కమ్మేసింది. ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమైపోయింది. ఒక్కసారిగా మారిన వాతావరణంతో నగరవాసులు ఇబ్బందిపడ్డారు. వివిధ ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ జామ్ అయింది. రాష్ట్రంలో గత నెల రోజుల నుంచి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అందుకే తెలంగాణ వ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు కమ్మేసింది. దీని కారణంగానే ఇలాంటి వాతావరణం ఉందని అధికారులు చెబుతున్నారు. దీంతో పలు ప్రాంతాల్లో గాలి వాన బీభత్సం సృష్టించింది. 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలి వీచింది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్లు కూడా పడ్డాయి. ఇలాంటి వాతావరణం మరో రెండు రోజులు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. శుక్రవారం, శివారం కూడా పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని చెబుతున్నారు. గాలులు కూడా వీస్తాయని అంటున్నారు. వడగళ్లు కూడా పడతాయని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు హెచ్చరిస్తున్నారు.

# ప్రతి చర్య తప్పదు, ఇక ప్రజల్లోనే ఉంటా

జగన్ 2.0 ఖాయమని ఖచితంగా మార్పు ఉంటుందని స్పష్టం చేసారు.

**- చంద్రబాబు భయం అదే**

మాజీ ముఖ్యమంత్రి జగన్ కర్నూలు జిల్లా పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన పేరుతో ఇష్టాను సారం వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించే వారు ఉండ కూడదని భయానక వాతావరణం క్రియేట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. చర్యకు ప్రతి చర్య ఉంటుందని జగన్ తేల్చి చెప్పారు. సంఖ్యా బలం లేకపోయినా అన్ని పదవులు తమకే కావాలని చంద్రబాబు కుయుక్తులు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నామనే ధీమాతో వైసీపీ కేడర్ పైన కేసులతో బెదిరింపులుకు దిగారని కేడర్ తెగించి పార్టీ అభ్యర్థులను గెలిపించిందని జగన్ పేర్కొన్నారు. వైసీపీ కేడర్ ను చంద్రబాబు ఏం చేయలేరని జగన్ చెప్పుకొచ్చారు.

**- ప్రతి చర్య తప్పదు**

రామగిరి ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీకి బలం ఉందని అక్కడ పోలీసులే ఎంపీటీసీ వాహనం ఎక్కారని జగన్ పేర్కొన్నారు. స్థానిక ఎస్సై వారి వాహనం ఎక్కి టీడీపీకి అనుకూలంగా ఓటు వేయమని బెదిరించారని చెప్పుకొచ్చారు. ఎన్నిక సమయానికి వైసీపీ ఎంపీటీసీలు వెళ్లకుండా అడ్డుకున్నారని జగన్ వివరించారు. ప్రజలు ప్రశ్నిస్తారని చంద్రబాబు, ఆయన మద్దతు దారులు భయానక వాతావరణం కల్పిస్తున్నారని ఫైర్ అయ్యారు. అధికారం ఉందని దురహంకారంతో ప్రవర్తిస్తే ప్రజలు ఖచ్చితంగా తిప్పి కొడతారని జగన్ హెచ్చరించారు. ఏపీ, తమిళనాడు ఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా తీర్పు ఇచ్చిన విషయాన్ని చూసామని గుర్తు చేసారు. ప్రభుత్వం చేస్తున్న బెదిరింపుల కు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని జగన్ పేర్కొన్నారు.

**- అధికారం ఖాయం**

రాష్ట్రంలో వ్యవస్థలు అన్నీ నాశనమయ్యాయని జగన్ ఆరోపించారు. అవినీతి తారా స్థాయికి చేరిందని చెప్పుకొచ్చారు. ప్రతీ గ్రామంలో మద్యం షాపులు బెల్టు షాపులు నడుపుతున్నారని మండి పడ్డారు. ఇసుక, మద్యం, మైనింగ్, పేకాట క్లబ్బుల్లో ఇష్టానుసారం నడుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని జగన్ ఆరోపించారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహాజ మని చెప్పిన జగన్ వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసారు. ప్రజల్లో ప్రభుత్వం పైన తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఉందన్నారు. ఇదంతా తెలిసే చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ 2.0 లో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇక ప్రజల్లోనే ఉండేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని జగన్ ప్రకటన చేసారు.

# కంచ గచ్చిబౌలి భూముల్లో అరుదైన పక్షులు, జంతువులు, చెట్లు ఉన్నాయి

ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ, వాల్టా చట్టం ప్రకారం చెట్లు కొట్టివేయాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అటవీ శాఖ అనుమతులు ఇచ్చిన తర్వాతే చెట్లను తొలగించాల్సి ఉంటుందని తెలిపారు. ఒక్కో చెట్టుకు రూ. 400 డిపాజిట్ చేశాకే నరకాలని పేర్కొన్నారు. అటవీ శాఖ పట్టించుకోకపోవడం వల్లే కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లను నరికేశారని ఆయన విమర్శించారు. 2011లో కంచ గచ్చిబౌలి భూముల్లో జీహెచ్ఎంసీ లక్ష మొక్కలు నాటిందని ఆయన గుర్తు చేశారు. ఆ భూముల్లో మన్మోహన్ సింగ్ కూడా మొక్కలు నాటారని తెలిపారు. ఇక్కడ ఉన్న అరుదైన వృక్షాలు, జంతువులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. భూములను తాకట్టు పెట్టి గత ఏడాది రూ. 10 వేల కోట్ల రుణం తెచ్చారని, మధ్యవర్తికి రూ. 170 కోట్లు ఇచ్చారని ఆరోపించారు. మధ్యవర్తికి ఇచ్చిన డబ్బు విషయం అసెంబ్లీలో కూడా చెప్పామని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు హెచ్‌సీయూవేనని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్మా సిటీ కోసం 14 వేల ఎకరాల భూమిని సేకరించారని, దానిని అభివృద్ధి చేయాలని సూచించారు.

## యంగ్ ఇండియా

# ఈజ్ మై బ్రాండ్

మలుపు తిప్పాయని అన్నారు. మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని చెప్పారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని చెప్పిన సీఎం ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్‌గా అభివర్ణించారు. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామని సీఎం రేవంత్ వివరించారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్ గా నియమించుకున్నామని గుర్తుచేశారు. నేడు యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందనిదేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు వివరించిన సీఎం రేవంత్ ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అభిప్రాయపడ్డారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సైనిక్ స్కూల్ కు ధీటుగా పోలీస్ స్కూల్ ను తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందన్న రేవంత్ రెడ్డి ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. పోలీస్ స్కూల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అని గుర్తుచేసిన సీఎం..సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్ కు ఆర్థిక సాయం అందించాలని పిలుపునిచ్చారు. పోలీస్ స్కూల్ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. శంకుస్థాపన అనంతరం తరగతి గదులను సీఎం రేవంత్ పరిశీలించారు. అనంతరం గ్రౌండ్ లో పిల్లలతో కలిసి కొద్దిసేపు ఫుట్ బాల్ ఆడారు. రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాల్లో ఈ స్కూల్ ను నిర్మించింది. సీఎం రేవంత్ సర్కార్ 2024 అక్టోబర్ 21న యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపన చేసింది. తెలంగాణలోని పోలీసు, అగ్నిమాపక, ఎక్సైజ్, ఎస్పీఎఫ్, జైళ్లలో అమరవీరులు ఇతర యూనిఫాం సర్వీస్ విభాగాల పిల్లలకు ఈ స్కూల్ లో స్టడీ అందించనుంది. మొదటి విడతగా 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రారంభించనున్నారు. స్థానికులకు 15 శాతం అడ్మిషన్లు ఇవ్వనున్నారు.

## హాలియాలో బీఆర్ఎస్ పార్టీ

# సన్నాహక సమావేశం

**నల్గొండ** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాబోయే రజతోత్సవ సభకు సమాయత్తమవుతున్నారు. వరంగల్లో ఈ నెల 27న జరగబోయే భారీ బహిరంగ సభ విజయవంతం కోసం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ దిశానిర్దేశం చేశారు. హాలియా పట్టణ కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలు మరియు రెండు మున్సిపాలిటీల ముఖ్య నాయకులతో బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, పార్టీ శ్రేణులకు రాబోయే సభ ప్రాముఖ్యతను వివరించారు.

# ప్రజా దర్బార్‌లో పాల్గొన్న మంత్రి అనిత

**అనకాపల్లి** నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహం వద్ద హోం మంత్రి అనిత ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా వివిధ నియోజకవర్గాల నుండి ప్రజాదర్బార్ కు అర్జీదారులు తరలివచ్చారు. కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారం, మరికొన్ని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# రాష్ట్రంలో పకడ్బందీగా భూసర్వే

**అమరావతి** జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా భూయజమానులకు, సర్వే శాఖ ఉద్యోగులకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రీ సర్వే ప్రతిష్టాత్మకంగా సాగుతోంది. ఈ సర్వేలో పాల్గొంటున్న ఉద్యోగులు, అధికారులకు నా అభినందనలు. రైతుల, భూ యజమానుల హక్కులను రక్షించేవిధంగా పొలం గట్ల పైన తిరుగుతూ సర్వే ఉద్యోగులు కష్టపడుతున్నారు. గత ప్రభుత్వం రీ సర్వేను భ్రష్టు పట్టించింది. తప్పుల తడకగా నిర్వహించింది. మా ప్రభుత్వం ఆ తప్పులను సరి చేస్తోంది. రీ సర్వేను ఎంతో పకడ్బందీగా చేస్తున్నాం. అందులో సర్వే శాఖ ఉద్యోగులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

## కొండగట్టులో నేటి నుండి

# చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు

**- కొనసాగుతున్న ఏర్పాట్లు... ఈ నెల 12న చిన్న హనుమాన్ జయంతి**

**కొడిమ్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు లో నేటి నుండి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ప్రతి యేటా మహా రాష్ట్ర నుండి.,, భీవండి, తెలంగాణ అన్ని జిల్లాల నుండి భక్తులు, దీక్షా పరులు,స్వామి వారిని దర్శించుకుంటారు. 41,21,11,రోజుల దీక్షను హనుమాన్ జయంతి రోజున కోరికల ఇరుము డితో వెళ్లి స్నానమాచరించి దర్శనం చేసుకుని ఇరుముడిని కడుతారు. ఈ సారి 3లక్షల మంది హాజరు కానున్నట్లు భావిస్తున్నారు.

**కొనసాగుతున్న ఏర్పాట్లు**

చిన్న హనుమాన్ జయంతికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున రానునుండడంతో భక్తుల సౌకర్యార్థం భారీ కేడ్ల నిర్మాణం, కోనేరు పరిశుభ్రత, త్రాగు నీటి వసతులపై దృష్టి సారించారు. ట్రాఫిక్ కంట్రోల్ కు ప్రత్యేక సిబ్బంది ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు అవసరం మేరకు లడ్డు పులిహోర తయారు చేస్తున్నారు. ఈ ఉత్సవాలకు ఆర్ టి సి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. కొండగట్టు, వేములవాడ వెళ్ళడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తారు. సుదూర ప్రాంతాల నుండి దీక్ష పరులు కాలి నడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

# వాటర్ పార్క్ నిర్వహకులపై కేసు నమోదు

**విశాఖపట్నం** విశాఖలోని విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే వాటర్ పార్కుకు వెళ్లిన ఏడేళ్ల బాలుడు రుషి మృతి చెందాడని ఈస్ట్ జోన్ పోలీసులు తెలిపారు. కనీస అను మతులు లేకుండానే వాటర్ పార్క్ నిర్వహిస్తున్నారని ఏసీపీ లక్ష్మణ మూర్తి వెల్లడించారు. వాటర్ పార్క్ వద్ద శిక్షణపొందిన నిపుణులు లేక పోవటం, సాయంత్రం 6 దాటిన తరువాత టికెట్ విక్రయించటం వంటి నిర్లక్ష్యాల వల్లే, రుషి మరణించాడని వివరించారు. స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# పోలీసుల అదుపులో మాజీ ఎమ్మెల్యే షకీల్

**హైదరాబాద్** మాజీ ఎమ్మెల్యే షకీల్ ను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు షకీల్ వచ్చాడు. ఎయిర్పోర్టో షకీల్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్పై అరెస్ట్ వారెంట్ లు జారీ అయ్యాయి. కొన్ని నెలలుగా దుబాయ్లో ఉంటున్న షకీల్ ను తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు పోలీసులు అనుమతిచ్చారు.

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు

**అనంతపురం** కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదుఅయింది. వైసీపీ కార్యకర్తల తోపులాటలో గాయపడిన కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాష్ రెడ్డిపై పోలీసులు కేసు నమెదు చేసారు. ప్రకాష్ రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టడంతోనే జగన్ హెలికాప్టర్లో వచ్చిన సమయంలో బారికేడ్లు తోసుకొని కార్యకర్తలు లోపలికి వచ్చినట్లు సమాచారం.

## శ్రీవారి సేవలో

# 'అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రబృందం

**తిరుమల** అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రబృందం శ్రీవారిని దర్శించుకుంది. కళ్యాణ్ రామ్, విజయశాంతితో పాటు మూవీలోని పలువురు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వేద పండితులు చిత్ర యూనిట్కు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని కళ్యాణ్ రామ్ తెలిపారు. ప్రేక్షకులు 'అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రాన్ని ఆదరించాలని కోరారు. ఈ మూవీ ఏప్రిల్ 18న విడుదల కానుంది.

## కూటమి ప్రభుత్వం ఇలాంటి అరాచకాల్ని

# ఉపేక్షించకూడదు

**- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

**గాజువాక** పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతామని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని తెలుగు శక్తి డిమాండ్ చేస్తోంది. సత్య సాయి జిల్లా రాప్తాడులో మంగళవారం.

వైయస్ జగన్ పర్యటించిన నేపథ్యంలో పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ వ్యాఖ్యలు చేయడం శోచనీయం. ఒక మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడటం వల్ల ప్రజలలో పోలీసులు పట్ల చులకన భావం ఏర్పడుతుంది. ఈ క్రమంలో అతడిని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని తెలుగు శక్తి అధ్యక్షుడుగాజువాక పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన కంప్లైంట్ స్వీకరించి రసీదు ఇచ్చారు ఒక ప్రకటనలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు.

# మహిళ సెల్ఫీ ఆత్మహత్యయత్నం

**నిజామాబాద్** ఇందల్వాయి మండలం తీర్మాన్ పల్లి లో సెల్ఫీ వీడియో కలకలం రేపింది. తన వ్యవసాయ భూమి కొనుగోలు చేసిన వ్యక్తి డబ్బులు ఇవ్వకపోవడం పై వివాదం చెలరేగింది. డబ్బుల చెల్లించకుండా తనపై దాడి చేశారంటూ బాధితురాలు సంధ్యరాణి పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసింది. సెల్ఫీ వీడియో ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది బాధితురాలు సంధ్య. ఆమెను స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

### భాజపా వేములవాడ పట్టణ

# నూతన కార్యవర్గం

- భాజపా బలోపేతానికి, గెలుపు కోసం కృషి చేయాలి
- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన గురువారం వేములవాడ పట్టణ పూర్తిస్థాయి కమిటీని నియమించడం జరిగింది.వేములవాడ భాజపా పట్టణ ఉపాధ్యక్షుడిగా మెరుగు లక్ష్మణ్,కొన్నాల రఘుపతి,పట్టణ ప్రధాన కార్యదర్శిగా బోనాల శివ, కార్యదర్శిగా చిక్కుడు మల్లేశం,జవ్వాజి రాజశేఖర్,కార్యవర్గ సభ్యులుగా ముదాం శంకర్,ఏదుల అశోక్,కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షునిగా మామిండ్ల లక్ష్మీరాజం,ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల సాయికుమార్, కార్యదర్శిగా నాగుల హరీష్, చిలువేరి పర్శరాములు, ఉపాధ్యక్షులుగా తడక రాజు,సగ్గు రాహుల్, యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా బారాజు,రంజిత్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా బుర్ర మనీష్ గౌడ్,కోశాధికారిగా డొక్కా రాజు లను నియమించడం జరిగింది.సందర్భంగా భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ నూతన భాజపా కమిటీ సభ్యులు అందరూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి, భాజపా గెలువు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ నాయకులు పిన్నింటి హనుమాండ్లు,గుడిసె మనోజ్ రేగుల రాజ్ కుమార్, అన్నం నరసయ్య, కీసరి యశ్వంత్,రేగుల శ్రీకాంత్,ఆర్ఎంపి వెంకన్న ,నగేష్,నామాల శేఖ,ర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ప్రాపర్టీస్ కార్యాలయం ప్రారంభం



**కూకట్ పల్లి (ప్రశ్నన్యూస్)** నేటి తరం యువత, ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా స్వయం శక్తితో ఎదగాలని కేపిహెచ్బి కాలనీ డివిజన్ కార్పోరేటర్ మందాడి శ్రీనివాస రావు, ప్రముఖ గోల్డ్ మాన్ దర్గా చిన్న గౌడ్ లు అన్నారు. బుధవారం రాత్రి జరిగిన కూకట్పల్లి కెపిహెచ్బి 9వ ఫేసులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ ప్రాపర్టీ మేనేజ్మెంట్ కార్యాలయాన్ని కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, ప్రముఖ గోల్డ్ మాన్ దర్గా చిన్న గౌడ్లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ .. ఇలాంటి కార్యాలయాలు ప్రారభంతో కొందరికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎడిటర్ భాషా, ప్రాపర్టీ మెనేజ్ మెంట్ డైరెక్టర్ సయ్యద్, తాజొద్దీన్, తెదేపా సీనియర్ నాయకుడు సత్తార్, భాజపా నాయకుడు సాయినాథ్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు నజీర్ భాయ్, రహమాన్, ప్రసాద్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

### కేజ్ కల్చర్ యూనిట్లను పరిశీలించిన

# కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- నిర్వహణపై పలు సూచనలు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మధ్య మానేర్ రిజర్వాయర్ జలాశయ పరిధిలో గల చీర్లవంచలో ఫిషిన్ ఫార్మ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "కేజ్ కల్చర్" యూనిట్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం తనిఖీ చేశారు. రిజర్వాయర్ లో వృత్తాకార, పది 10 మీటర్ల డయా సర్క్యులర్ బోనులు,ఎనిమిది 5%ఇ%5 మీటర్ల సైజు గల కేజ్ కల్చర్ ను యూనిట్లను ఏర్పాటు చేసి, దానిలో దాదాపు 4.2 లక్షల విత్తనాలను నిల్వ చేశారు. ప్రస్తుత మీడ్ మానేర్ రిజర్వాయర్ నీటి మట్టం తగ్గుముఖం పడుతుందని, ఎక్కువ పంజారాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని, ప్రస్తుత నీటి మట్టం 8 టిఎంసిలు మాత్రమే ఉన్నందున వేసవి కాలం, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మరిన్ని హెచ్చుతగ్గులు సంభవించే అవకాశం ఉందని, ఫిషిన్ ఫాం ప్రైవేట్ లిమిటెడ్ వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మిడ్ మానేర్ రిజర్వాయర్ లో నీరు ఎక్కువ కాలం, అధిక లోతు ఉండి ఇతర జలచరాల భద్రతకు భంగం కాకుండా ఉండే అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసుకొని కేజ్ కల్చర్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజం అంటే ఒక పెద్ద సామాజిక బాధ్యత

- తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం లక్ష్యాలు - 2025 ప్రకటన
- ప్రభుత్వాలతో సంప్రదింపులు చేస్తామంటున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం
- వెల్లడించిన వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రజాస్వామ్యం ఫరీడవిల్లెందుకు అక్షరాస్త్రాలను నమ్ముకుని సమాజాన్ని చైతన్యం చేస్తున్న జర్నలిస్టులు ఆధ్యాత్మికంగా, సాహసోపేతంగా వృత్తిలో నిలబడి ఉన్నారు. వారిని ప్రత్యేకంగా గుర్తించాల్సిన అవసరం లేదువారి సేవలకు గౌరవం తెలపడమే చాలూ. జర్నలిజం ఒక వృత్తి మాత్రమే కాదు, అది నిస్వార్థమైన సామాజిక బాధ్యతగా మారిన విషయంలో సందేహం లేదు.ఈ దృక్పథంతోనే తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం 2025 సంవత్సరానికై పలు సంకల్పాలు తీసుకుంది. ఈ లక్ష్యాలు జర్నలిస్టుల జీవిత నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, వృత్తి పట్ల గౌరవాన్ని పెంపొందించడానికీ దోహదపడతాయి.జర్నలిస్ట్ కార్పొరేషన్– జర్నలిస్టుల సంక్షేమానికి అంకితమైన సంస్థ ఏర్పాటు.మీడియా కమిషన్ – జర్నలిజం రంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు.ప్రెస్ క్లబ్ లు –అమరావతి సహా ప్రతి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లు నిర్మాణంబీ ఇప్పటికే ఉన్న క్లబ్ లను అధికారిక పరిధిలోకి తీసుకురావడంబీ వీటి ఆదాయాన్ని జర్నలిస్టుల సంక్షేమానికి వినియోగించడం.నైపుణ్య అభివృద్ధి – రెండు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులకు శిక్షణ తరగతుల నిర్వహణ ద్వారా వృత్తి నైపుణ్యాల పెంపు.ప్రమాద బీమా – ఇప్పటికే అమలులో ఉన్న రూ. 20 లక్షల బీమా కొనసాగింపుతోపాటు, మరో 1000 మందికి కొత్తగా బీమా సౌకర్యం.కార్మిక హక్కుల కోసం పోరాటం – మీడియా సంస్థల్లో కార్మిక, వేతన చట్టాల అమలుకు దశల వారీగా ప్రభుత్వంపై ఒత్తిడి.సొంతింటి కల – జర్నలిస్టుల గృహ అవసరాలను తీర్చేందుకు సహకారం.విద్యలో రాయితీలు – జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య లేదా 50% రాయితీ కల్పించేందుకు ప్రభుత్వ ఆదేశాల సురక్షిత అమలు.సంక్షేమ నిధి– తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక నిధి ఏర్పాటు.అత్యవసర వైద్య సాయం %–% తక్షణ వైద్య అవసరాలకు రూ. 10 వేల సాయంబీ మరణించిన జర్నలిస్టులకు మట్టి ఖర్చుల కోసం రూ. 10 వేల ఆర్థిక సాయంబీ వారి పిల్లల విద్యకు దాతల సహకారం.ఉగాది పురస్కారాలు – ప్రతిభావంతులైన జర్నలిస్టులకు నగదు బహుమతులతో పురస్కారాల ప్రదానంబీ విదేశీ జర్నలిస్టులకు సైతం గుర్తింపు.ఈ ఏడాది విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 12 తారీఖున అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జర్నలిస్టులు అందరూ ఒకచోట కలుసుకునే వేదిక ప్రత్యేకంగా ఉండదు. కనుక ఈ వేడుకను కుటుంబ సమేతంగా హాజరై జర్నలిస్టుల పండుగలా జరుపుకోవాలని భావిస్తున్నాము. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన మహోన్నత వ్యక్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం మనందరికీ గర్వకారణం. అదేవిధంగా ఏపీ సమాచార శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి విశిష్ట అతిథిగా రావడం సంతోషకరం.సమాజానికి మన వంతు ఏదైనా చేయాలని నిత్యం పలు రకాల సేవా కార్యక్రమాలతో కలియుగ దానకర్ణుడుగా కీర్తి పొందిన, ముఖ్యంగా జీతాలు లేని జర్నలిస్టుల గాథలు తెలిసిన నిజమైన సమాజ సేవకులు ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావు వస్తున్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇదే వేదికగా ఒక తీర్మానం తీసుకుని అమలు దిశగా కృషి చేద్దాం. కనుక పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి కార్యక్రమం విజయవంతం చేస్తారని విశ్వాసం.

### ఎమెర్జెన్సీ సమయంలో

## భాజపా కర సేవకుల సేవలు హర్షణీయం

- వేములవాడ పట్టణ భాజపా అధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కర సేవకులకు ఘన సన్మానం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎమర్జెన్సీ సమయం నుండి బిజెపి కార్యకర్తలుగా ఎన్నో సేవలు అందించిన "కర సేవకులు"గా ఉన్న సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా భాజపా వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో కరసేవకులు అందించిన వారి సేవలు చిరస్మరణీయమని,వారు వేసిన బాటల్లోనే పార్టీ నేడు ఈ స్థాయిలో వెలుగొందుతోందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భాజపా మాజీ జిల్లాధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆవిర్భావం నుండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నాతోపాటు నడిచి పార్టీ ఉన్నతికి సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, కరసేవకుడునైన వెంకన్న ఆచార్య తెగువ ఈనాటికీ మా కనుల ముందు కనిపించే అద్భుతమైన ఘటన అని, వారిని నేటి ఒక్కరోజే సన్మానించడం కాకుండా వారి సేవలు ఎప్పటికీ గుర్తుంచుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కనికరపు రాజయ్య, చందనం వెంకటస్వామి లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాజపా పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి "గల్ఫ్ అడ్వైజరీ కమిటి" నియామకపు ఉత్తర్వులు జారీ

- కమిటీ గౌరవ సభ్యులుగా ప్రభుత్వ విప్ :ఆది శ్రీనివాస్ నియామకం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కోసం ఎన్నారై పాలసీ,గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం,వారి సమస్యలపై అధ్యయనం చేయవలసిందిగా అడ్వైజరీ కమిటీని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా రిటైర్డ్ ఐఎఫ్ఎస్ బీఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ గా మంద భీమ్ రెడ్డిలను నియమించింది. అడ్వైజరీ కమిటీ గౌరవ సభ్యులుగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి,టీజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ తో పాటు ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీ ని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ అడ్వైజరీ కమిటీ రెండు సంవత్సరాల పాటు ఉంటునట్లు సీఎస్ పేర్కొన్నారు.

# తెలంగాణలో 604 కొత్త బ్రాండ్లు...

**హైదరాబాద్ :** దేశంలో ఎక్కువ మద్యం అమ్మకాలు, సేవించే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరుగా మారింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ సర్కార్ కూడా ప్రజలతో ఎక్కువ మద్యం తాగించాలని చూస్తోంది. ఈమేరకు కొత్త బ్రాండ్లను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే కొత్త బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ మద్యం మార్కెట్లో కొత్త బ్రాండ్ల ఆగమనానికి మార్గం సుగమమవుతోంది. అబ్కారీ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా, వీటిలో ఇండియన్, విదేశీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బేవరేజ్ కార్పోరేషన్ లిమిటెడ్ కొత్త బ్రాండ్ల అమ్మకాలకు దరఖాస్తులను ఆహ్వానించింది. అదే సమయంలో, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా రాజుకుంది, రెండు వర్గాలూ ఆదాయం, నిబంధనలపై ఆరోపణలు–ప్రత్యారోపణలతో వాతావరణాన్ని వేడెక్కించాయి. ఈ కథనం ఈ అంశాలను వివరంగా చర్చిస్తుంది.తెలంగాణ అబ్కారీ శాఖ ప్రకారం, మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు సమర్పించబడ్డాయి. వీటిలో 331 ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు, 273 విదేశీ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి. ఈ దరఖాస్తుల్లో 47 కొత్త కంపెనీల నుంచి 386 బ్రాండ్లు, 45 పాత కంపెనీల నుంచి 218 బ్రాండ్లు ఉన్నాయి. ఈ బ్రాండ్ల అమ్మకాల కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. ఫిబ్రవరి 23న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ దరఖాస్తులను ఆహ్వానించింది, దీనివల్ల మద్యం మార్కెట్లో వైవిధ్యం, పోటీ పెరిగే అవకాశం ఉంది. ఈ కొత్త బ్రాండ్లు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందించడంతో పాటు, రాష్ట్ర ఆదాయాన్ని కూడా పెంచవచ్చని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణలో మద్యం వినియోగం గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా సుమారు రూ.30,000 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ అంచనా. కొత్త బ్రాండ్ల ఆగమనంతో ఈ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే, కొత్త బ్రాండ్ల పరిచయం వల్ల స్థానిక బ్రాండ్లపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. విదేశీ బ్రాండ్ల రాకతో ప్రీమియం మద్యం వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది, ఇది రాష్ట్రంలోని హై–ఎండ్ బార్లు, రెస్టారెంట్లకు లాభదాయకంగా మారవచ్చు.బ్రాండ్ల దరఖాస్తులతో పాటు, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా తెరపైకి వచ్చింది. తెలంగాణ వైన్స్ డీలర్స్ అసోసియేషన్, బార్స్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. రాష్ట్రంలో మద్యం ఆదాయంలో 85% వైన్ షాపుల ద్వారా, కేవలం 15% బార్ల ద్వారా సమకూరుతుందని వైన్స్ డీలర్స్ ఆరోపించారు. అయినప్పటికీ, బార్లకు రాత్రి 12 గంటల వరకు వ్యాపార అనుమతి ఉండగా, వైన్ షాపులు రాత్రి 10 గంటలకే మూసివేయాలని నిబంధన ఉందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిబంధనలు వైన్ షాపులపై ఆంక్షలుగా పనిచేస్తున్నాయని, బార్లకు మాత్రం అనవసరమైన వెసులుబాటు కల్పిస్తున్నాయని వారు ఆరోపించారు.బార్స్ అసోసియేషన్, మరోవైపు, వైన్ షాపులు తమ వ్యాపారంపై ప్రభావం చూపుతున్నాయని, రాత్రి వేళల్లో మద్యం అమ్మకాలను నియంత్రించాలని వాదిస్తోంది. ఈ వివాదం రాష్ట్రంలో అబ్కారీ నిబంధనలపై కొత్త చర్చకు దారితీసింది, ప్రభుత్వం ఈ రెండు వర్గాల మధ్య సమతుల్యతను ఎలా సాధిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.కొత్త బ్రాండ్ల దరఖాస్తులతో అబ్కారీ శాఖ ముందు కొన్ని సవాళ్లు ఉన్నాయి. మొదట, ఈ బ్రాండ్ల నాణ్యత, ధరల నియంత్రణను పర్యవేక్షించడం. రెండవది, నకిలీ మద్యం, అక్రమ అమ్మకాలను నియంత్రించడం. గతంలో తెలంగాణలో నకిలీ మద్యం సరఫరా కేసులు నమోదైన నేపథ్యంలో, కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. అందుకే, అబ్కారీ శాఖ కఠినమైన తనిఖీలు, నిబంధనల అమలుపై దృష్టి సారించాల్సి ఉంది. అదే సమయంలో, వైన్ షాపులు, బార్ల మధ్య వివాదాన్ని పరిష్కరించి, నిబంధనలను సమానంగా అమలు చేయడం కూడా అధికారులకు సవాలుగా మారిందితెలంగాణ ఆర్థిక వ్యవస్థలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తోంది. అబ్కారీ శాఖ ద్వారా సేకరించిన రాబడి రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతోంది. అయితే, మద్యం వినియోగం పెరగడం వల్ల సామాజిక సమస్యలు?మద్యపాన అలవాటు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు?కూడా పెరుగుతున్నాయని విమర్శలు ఉన్నాయి. కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయా అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచడంతో పాటు, మద్యం వినియోగం వల్ల కలిగే సామాజిక సమస్యలను తగ్గించేందుకు సమగ్ర విధానం రూపొందించాల్సి ఉంది.

### పోలీసులపై జగన్ వ్యాఖ్యలను

# ఖండించిన పురందేశ్వరి

**అమరావతి** ఏ రాజకీయ నాయకుల చొరవతోను,ఏదొక వ్యవస్థ చొరవతోను పోలీసులు అవ్వరు. ఎంతో కష్ట తరమైన పరీక్షల్లో ఉత్తిర్ణులు అయ్యాక వారు ఆ అర్హత సాధిస్తారని బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శాంతి భద్రత లని కాపాడే బాధ్యతని వారి భుజాన వేసుకునేటువంటి నాలుగోవ సింహం గా పోలీస్ వ్యవస్థని ప్రతి ఒక్కరు గుర్తిస్తుంటారు. వారి ప్రాణాలని పెట్టి శాంతి భద్రతలని కాపాడటంలో ప్రధాన పాత్ర పోసిస్తారు. నాలుగోవ సింహం గా పరిగినించబడిన పోలీస్ వ్యవస్థని ఉద్దేశించి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ఖండిస్తున్నామని అన్నారు.

సత్యసాయిజిల్లా ఎస్పీ ఒక మహిళ అని కూడా లేకుండా విచక్షణ కోల్పోయి జగన్ వ్యాఖ్యాణించటం సమంజసం కాదు. 5వేల మంది మహిళ పోలీస్ లు ఉన్నారనే విషయం జగన్ కి తెలుసా అని ప్రశ్నించారు.ఈ వ్యాఖ్యలు కేవలం ఆ మహిళలనే కాదు ఆ వ్యవస్థలో పని చేసే ప్రతి ఒక్కరిని కించపరిచాయి. జగన్ మోహన్ రెడ్డి ఆ వ్యవస్థకి క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని అన్నారు.

## హెచ్ సీయూకు సుప్రీంకోర్టు సాధికారిక కమిటీ

**హైదరాబాద్** సుప్రీం కోర్టు నియమించిన సాధికారిక కమిటీ గురువారం నాడు కంచె గచ్చిబౌలిలో క్షేత్రస్థాయి పర్యటించింది.

హెచ్ సీయూ ఇష్యూపై ఈనెల 16 వరకు స్టే వున్న సంగతి తెలిసిందే. ఇక్కడి పరిస్థితులు తెలుసుకునేందుకు సుప్రీంకోర్టు కమిటీ వచ్చింది. గతరాత్రి ఢిల్లీ నుండి నగరానికి చేరుకున్న కమిటీతో కమిటీ చైర్మన్ సిద్ధాంత దాస్ తో పాటు మరో ముగ్గురు సభ్యులున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు హెచ్ సీయూకు కమిటీ చేరుకుంది. కంచె గచ్చిబౌలి భూముల్లో క్షేత్రస్థాయి పరిశీలన,వాస్తవ పరిస్థితులపై కమిటీ ఆరా తీసింది.

# కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సేవలను పరిశీలించిన మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టర్

గురువారం నుండి స్లాట్ బుకింగ్ విధానం మొదలైన నేపథ్యంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సేవలను పర్యవేక్షించిన మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ.తెలంగాణ రాష్ట్రం లో ఈ రోజు నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజి స్ట్రేషన్లు చేసుకునే కార్యక్రమం అమల్లోకి వచ్చింది.రాష్ట్రం లోని 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని పైలట్ ప్రాతిపదికన అమలు చేసారు.రిజిస్ట్రేషన్ లావాదేవీల రద్దీని తగ్గించేలా ఒక్క రోజులో పనివేళలను 48 నలభై ఎనిమిది స్లాట్లుగా విభజించారు.

కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రద్దీ దృష్టా అదనంగా ఇద్దరు అనగా 3 ముగ్గురు రిజిస్టర్ లు విధులను నిర్వహిస్తూ తలా 48 స్లాట్లు మొత్తం 144 రిజిస్ట్రేషన్ చేస్తారు.క్రయవిక్రయదారులు తమ అనుకూల మైన తేదీ, సమయంలో స్లాట్ బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధా నాన్ని అమల్లోకి తేవడం ద్వారా ప్రజలు గంటలకొద్దీ నిరీక్షించకుండా 10–15 నిమి షాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది.ఈ కార్యక్రమం లో కలెక్టర్ తో పాటు జిల్లా రిజిస్టర్, మండల రెవెన్యూ అధికారులు,, తదితరులు పాల్గొన్నారు

## మరణించిన పోలీసు
# కుటుంబానికి చేయూత

- జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
- మరణించిన ఆర్మడ్ రిజర్వు కానిస్టేబులు కుటుంబానికి 'చేయూత' చెక్ ను అందజేసిన జిల్లా ఎస్పీ



**విజయనగరం (ప్రశ్న న్యూస్)**జిల్లా పోలీసుశాఖలో పని చేసి, ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన ఎఆర్ కానిస్టేబులు కుటుంబానికి చేయూత ను అందించేందుకు పోలీసు సిబ్బంది ప్రోగు చేసిన మొత్తాన్ని ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలు అర్ధంతరంగా తమ కుటుంబ యజమానిని కోల్పోయి, ఆర్ధికంగా నష్టపోయిన సమయంలో వారికి ప్రభుత్వం నుండి బెనిఫిట్స్ అందేంత వరకు వారికుటుంబాలను ఆర్ధికంగా ఆదుకొనేందుకు పోలీసుశాఖకు చెందిన ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత మొత్తాన్ని ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత"గా చెక్ ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని ఎస్పీ వకుల్ జిందల్, అన్నారు. జిల్లా పోలీసుశాఖలో ఆర్మడ్ రిజర్వు విభాగంలో కానిస్టేబులుగా పని చేసిన సిహెచ్. గోపాలరావు అనారోగ్య కారణాలతో మార్చి 8న మరణించగా, వారి కుటుంబాన్ని ఆర్ధికంగా ఆదుకొనేందుకు 'చేయూత'గా పోలీసు సిబ్బంది ప్రోగు చేసిన రూ. 1,48,000/- ల చెక్కు వారి సతీమణి సిహెచ్. శారదకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్, కుటుంబంలో ఒకరికిఉద్యోగం సకాలంలో కల్పించే విధంగా చర్యలు చేపడతామని, వెంటనే దరఖాస్తు చేయాలని, ఇతర ధృవీకరణ పత్రాలను జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, డిపిఒ ఎఓ పి.శ్రీనివాసరావు, ఆఫీసు సూపరింటెండెంట్ రామకృష్ణ, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు పోలీసు అసోసియేషను అడహక్ అధ్యక్షులు కే.శ్రీనివాసరావు పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారుద

## కొండపల్లి బొమ్మ ఖ్యాతిని
# చాటిచెప్పేలా ఎక్స్పీరియన్స్ సెంటర్

- పర్యాటకులకు మధురానుభూతిని మిగిల్చేలా ప్రత్యేక ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



**విజయవాడ ( ప్రశ్న న్యూస్)** హస్త కళాకారుల చేతుల నుంచి జీవం పోసుకొంటూ దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా వన్నె తగ్గని సృజనాత్మక సంపదను భావితరాలకు అందించేలా ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా..లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ వివిధ శాఖల అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో పర్యటించారు. హస్తకళాకారుల సొసైటీ భవనాన్ని పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేందుకు అపార అవకాశాలున్నాయని భౌగోళిక, ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు కూడా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, సుందరీకరణ పనులు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క, అత్యంత ప్రాచుర్యం పొందిన బొమ్మలు తదితర విశేషాలను కళాకారులు కళ్లకు కట్టినట్లుగా ప్రత్యక్ష అనుభూతి పొందేలా పర్యాటకులకు వివరించేందుకు ఈ ఎక్స్పీరియన్స్ సెంటర్ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కొండపల్లిలో పర్యటించే పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పోషణ్ పక్వాడ్ పై అవగాహన కల్పించిన అంగన్వాడి టీచర్స్ మహేశ్వరి, సద్గుణ, లక్ష్మి



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** కౌడిపల్లి మండల పరిధిలోని బుజరంపేట్ వెంకటాపూర్ గ్రామంలో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పోషణ్ పక్వాడ్ పై అవగాహన కల్పించిన అంగన్వాడి టీచర్లు మహేశ్వరి , సద్గుణ, లక్ష్మి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోషణ్ పక్షం 2025 సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగింది ఏప్రిల్ 8 నుండి అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు కార్యక్రమం ఉంటుందని అంగన్వాడి టీచర్లు తెలిపారు మరియు రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల ఉన్న పిల్లల పెరగలను మరియు ప్రత్యేకమైన గృహ సందర్శనాల ద్వారా తల్లిపాల ప్రసవ నాంతరం వీలైనంత త్వరగా తల్లిపాలు ఇవ్వడం మరియు మొదటి ఆరు నెలల కేవలం తల్లిపాలు ఇవ్వడం పై అవగాహన మరియు తగు సలహా సూచనలు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించిన అంగన్ టీచర్లు గర్భిణీ స్త్రీలు పరిశుభ్రతపై అవగాహన శిశువులలో ఇన్ఫెక్షన్ నివారించడానికి చేతులు శుభ్రంగా కడుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు రక్తహీనత అవగాహన కార్యక్రమం బాలికలు గర్భిణీ స్త్రీలు మరియు ఆరు సంవత్సరాల లోపు పిల్లలు రక్త పరీక్ష శిబిరం కార్యక్రమం ఉంటుందని తెలిపారు మరియు స్థానిక ఆహార పదార్థాలు చిరుధాన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలను తయారుచేయడంపై ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంపై తల్లులకు వివరించారు ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ అంగన్వాడీ టీచర్ మహేశ్వరి , భుజరంపేట అంగన్వాడి టీచర్లు సద్గుణ, లక్ష్మి, గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను నిరుద్యోగ యువత
# సద్వినియోగం చేసుకోండి

- పిఎస్ సి & కెవిఎస్ సి లో మెగా జాబ్ మేళా
- మెగా జాబ్ మేళాలో 14 కంపెనీలు
- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల (ప్రశ్న న్యూస్ )** జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల పట్టణంలోని పిఎస్ సి కెవిఎస్ సి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను కలెక్టర్ రాజకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ జాబ్ మేళాలో 14 పేరెన్నిక కంపెనీలో పాల్గొని దాదాపు 589 కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత నిరుత్సాహపడకుండా ప్రతినెల జాబ్ మేళాను నిర్వహిస్తామని ఆసక్తిగల నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణను పెంపొందించుకోవాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. తనకు తెలిసిన హైదరాబాద్ కంపెనీ యాజమాన్యాలు కూడా జాబ్ మేళా నిర్వహించేందుకు ఉత్సాహం చూపుతున్నారని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. మెగా జాబ్ మేళాలో అరబిందో ఫార్మసీ, అపోలో ఫార్మసీ,అమెజాన్, ఆల్ డిక్సన్ టెక్నాలజీస్, రేస్ డైరెక్ట్ సర్వీసెస్, నవత ట్రాన్స్పోర్ట్, పేటీఎం, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూజన్ మైక్రోఫైనాన్స్, మాళవిక డెవలపర్స్, ఫాక్స్ కాన్, ఈ ప్యాక్ టెక్నాలజీస్, ఫ్యూచర్ ప్రాపర్టీ సొల్యూషన్స్ కంపెనీ యాజమాన్యాలతో పాటు డివిస్డిఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సోమశివారెడ్డి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జెకెసి కోఆర్డినేటర్ పార్వతి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో అంగన్వాడి బాట
# ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలి


- పూర్వ ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి
- పిల్లలకు పోషక విలువల గల ఆహారాన్ని అందించాలి
- జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)వేసవి సెలవుల్లో అంగన్వాడి బాట ప్రత్యేక కార్యక్రమం చేపట్టి అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా హిమాయత్ నగర్ సెక్టర్ నాంపల్లి ప్రాజెక్ట్ లో గల భీమా మైదాన్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవులలో జిల్లాలోని అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టి కేంద్రాలకు ఎక్కువ మంది పిల్లలు వచ్చే విధంగా ప్రతి టీచర్, ఆయా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతికేంద్రంలో పిల్లల హాజరు శాతం పెంచాలని పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. పిల్లలు ఆటల సమయంలో ఆట పరికరాలతో గడుపే విధంగా చూడాలని ప్లాస్టిక్ టేబుల్స్, చైర్స్ తో పాటు ఆట వస్తువులు అందించే దిశగా ప్రతిపాదనలు అందించాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు ఆయాలకు ఇచ్చే శిక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి వచ్చే పిల్లలు యూనిఫాంతో వచ్చేలా చూడాలని , కేంద్రంలోని పిల్లలకు అందించే మిల్క్, బాలామృతం, గుడ్లు, బియ్యాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలతో పాటు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందాలని ఆ దిశగా సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఖాళీ స్థలంలో గార్డెన్ ఏర్పాటుతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ముఖ్యంగా బయటి వారు చెత్తాచెదారం వేయకుండా వెనుక భాగంలో ఉన్న అపార్ట్మెంట్ వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. పిల్లలకు ఆరోగ్య రీత్యా ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తప్పక విజిట్ చేయాలని సూచించారు. కేంద్రంలో త్రాగునీటి వాటర్ లైన్ ను ఏర్పాటుకు సత్వరమే చర్యలు చేపట్టాలని నీటి నిల్వకు స్లమ్ప్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ, సూపర్వైజర్లతో కలిసి గర్భిణీలకు సీమంతం కార్యక్రమంలో పాల్గొని సారె కానుకలు అలాగే పిల్లలకు బాలామృతం తినిపించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ అక్కేశ్వరరావు, తహసిల్దార్ సంధ్యారాణి, సిడిపిఓ కృష్ణ చైతన్య, సూపర్వైజర్ బాల, డిస్టిక్ కో ఆర్డినేటర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## డిపో పరిధిలోని ప్రజలు "డయల్ యువర్ వేములవాడ డిఎం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- వేములవాడ డిపో మేనేజర్ : శ్రీనివాస్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ డిపో పరిధిలోని పరిసర ప్రాంతాల ప్రజల సమస్యలను తెలుపుకునేందుకు నేడు శుక్రవారం "డయల్ యువర్ డీఎం"కార్యక్రమాన్ని చేపట్టినట్లు వేములవాడ డిపో మేనేజర్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సమస్యలు తెలుపుకునేవారు శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల లోపు ఈ నంబర్ కు 9959 225926 ఫోన్ చేయాలని ఆయన కోరారు.

## వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు
# పెంచడం సిగ్గుచేటు

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్, మరియు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వంటగ్యాస్ సిలిండర్ ధరను50 రూపాయలు పెంచడాన్ని మరియు పెట్రోల్, డీజిల్ పై ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని విధించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సాధారణ సబ్సిడీ ఇతర కేటగిర్లకు చెందిన రెండు రకాల సింగారులో 50 రూపాయలకు చొప్పున పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పేద ప్రజలపై భారం మోపడమేనన్నారు. దీంతో ప్రజలపై దాదాపు 7వేల కోట్ల భారం పడుతుందని పైగా పెట్రోల్ డీజిల్ పై 32,000 కోట్ల మేరకు ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం దారుణమన ఆయన మండిపడ్డామండిపడ్డారు. ఇప్పటికే ప్రజల జీవితాలు భారంగా మారాయని, తాజాగా గ్యాజర్ల పెంపుతో తీవ్రమైన ప్రభావం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా చమురు గ్యాస్ ధరలు తగిన నేపథ్యంలో ఆ ప్రయోజనాలను ప్రజలకు అందించడానికి బదులుగా ప్రభుత్వం అదనంగా భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన
# గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బుధవారం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ నందు కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది. పోయి కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నరు. గృహ వినియోగదారులు దీనివల్ల నెలకు జిల్లా ప్రజలపై అదనంగా భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యం చేసి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే. మల్లేశం, ఏ, మహేందర్రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ నాయకులు భాను, సత్యం, రాణి, మల్లయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

# పార్టీ సన్నాహక సమావేశంను విజయవంతం చేయండి



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) ఈనెల 14వ తేదీన అలియాబాదులో నిర్వహించనున్న మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంను విజయవంతం చేయాలని మేడ్చల్ మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ పిలుపునిచ్చారు. మేడ్చల్ పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో గురువారం మేడ్చల్ మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ అధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపల్, మేడ్చల్ మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ ఆవిర్భావ సభ నేపద్యంలో ఈ నెల 14న మేడ్చల్ నియోజకవర్గ పార్టీ సన్నాహక సభ అలియాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని సమావేశంలో విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మేడ్చల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సంజీవ గౌడ్, యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్ స్వామి, వీరభద్రారెడ్డి, రాజమల్లారెడ్డి, వసంత,రాగజ్యోతి, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ పట్ల భయాన్ని
# పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు ( ప్రశ్న న్యూస్) ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. .అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం ముగిసిందనున జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల్లో ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఇంగ్లీష్ మాట్లాడుటలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. వివిధ మండలాల నుండి వచ్చిన 1 నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీష్ లో వారి సెల్ఫ్ ఇంట్రడక్షన్, రోల్ ప్లే, సంభాషణ మొదలగు అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ సంభ్రమాశ్చర్యానికి గురై పిల్లలను, ఉపాధ్యాయులను మరియు దిశా ఫౌండేషన్ వారి కృషిని కొనియాడారు.తదనంతరం ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ లను అందచేశారు.మొదటి దశలో తీసుకున్న 54 పాఠశాలల్లో ఈ సి ఐ ఎల్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అయినందున మరో 54 పాఠశాలల్లో చేపట్టాలని మరియు లెవెల్ 1 లో ఉన్న పిల్లలను లెవెల్ 8 వరకు తీసుకెళ్లే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్వారు మొదటగా గత నవంబర్ లో 54 ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్ మరియు వర్క్ బుక్ లను సమకూర్చడం జరిగింది.ఈ మెటీరియల్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం మరియు యాక్టివిటీ లు చేయించడం ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు.గత నెలలో మంత్రి సీతక్క చల్వాయి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి మంత్ర ముగ్ధులయ్యారు.ఈ లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం 80 రోజులు పూర్తి చేసుకొని విజయవంతం అయినందున ఈ రోజు కలెక్టర్ ఆడిటోరియం నందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు, సాంబయ్య, దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మ విశ్వాసం
# మరింత పెంపు ఎమ్మెల్యే
**- మార్షల్ అకాడమీని ప్రారంభించిన :ఎమ్మెల్యే అమర్**



పలమనేరు (ప్రశ్న న్యూస్) శారీరక మానసిక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో వీకే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందిన పలువురు చిన్నారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్రీడలతోపాటు మార్షల్ ఆర్ట్స్ పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా ఆడపిల్లలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందన్నారు.

తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్నప్పటి నుంచే మార్షల్ ఆర్ట్స్ పై మక్కువ పెరిగేలా చూడాలని తద్వారా వారికి ఆరోగ్యంతో పాటు పలు అంశాలలో అవకాశాలు లభించేందుకు వీలుంతుందన్నారు. ఈ సందర్భంగా అకడమీ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలమనేరు బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, ఖాజా, నాగరాజు, మదన్, కిరణ్, శ్రీధర్, రమేష్,సురేష్ సుధాకర్, మోహన్,రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ పైప్లైన్ ఏర్పాటు చేయించిన
# ఎమ్మెల్యే బొజ్జల సుధీర్



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ యందు గలఎస్టి కాలనీ నందు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిసి శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు వాటర్ పైపులైను ఏర్పాటు చేసి ఆ కాలనీవాసులకు నీళ్లు సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ గత రెండు నెలలకు ముందు రాజీవ్ నగర్ నందు రెండు బోర్లు కూడా వేయడం జరిగిందని తొందర్లో రాజీవ్ నగర్ నందు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, శేఖర్, రాజీవ్ నగర్ కాలనీ వీఆర్వో రాజీవ్ నగర్ వాసులు గురవయ్య ,సురేష్ , అమరావతిమ్మ , తులసమ్మ, అరుణ్, శివ ,చెంచయ్య, రమేష్, ఎస్టి కాలనీవాసులు పాల్గొన్నారు

## పూలే, అంబేద్కర్ జయంతి వేడుకలను
# ఘనంగా నిర్వహించాలి
**- కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**




**పార్వతీపురం (ప్రశ్న న్యూస్)** మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతిరావు పూలే, 14న డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయా తేదీల్లో ఉదయం 9.00గం.లకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు సమర్పణ, అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి వేదిక, ఇతర ఏర్పాట్లను మునిసిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేడుకల్లో జిల్లా అధికారులతో పాటు ప్రజలు, లబ్ధిదారులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఇందులో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజిలు వంటి మెగా చెక్కుల పంపిణీ ఉండాలని, వీటిని డీఆర్డిఎ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఆదరణ యూనిట్ల పంపిణీ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు, యూనిట్లు పంపిణీని ఆయా అధికారులు చేపట్టాలని ఆదేశించారు.

అలాగే గృహ నిర్మాణ సంస్థ,వ్యవసాయ,పశుసంవర్ధక, విభిన్న ప్రతిభావంతుల శాఖల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి యూనిట్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి రోజున ఆయన చరిత్రను తెలియజేసేలా ఛాయాచిత్ర ప్రదర్శనను ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటుచేయాలని, ఈ ప్రదర్శనను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, డిఐపిఆర్ఓలు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎస్సీ సామాజిక వర్గానికి అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థల పథక సంచాలకులు ఎం.సుధారాణి, కె.రామచంద్రరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, డీఎల్డీఓ రమేష్ రామన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా శుభాకాంక్షలు



ఏలూరు (ప్రశ్న న్యూస్) ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి అమిత్ షా గురువారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ మహేష్ కుమార్ కు కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా స్వయంగా ఫోన్ చేసి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షాకు ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బంగారు కుటుంబానికి విచ్చేయడం హర్షనీయం
**- ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ( ప్రశ్న న్యూస్)** పట్టణం కాకాని నగర్ నందు ఈనెల 5వ తేదీ శనివారం చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబం కొండ్రు వెంకటేశ్వరరావు, వెంకట్రావమ్మ దంపతుల స్వగృహానికి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయడం గర్వించదగిన విషయమని తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబం కొండ్రు వెంకటేశ్వరరావు, వెంకట్రావమ్మ దంపతులు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఎంతటి అవకాశాన్ని తమ కుటుంబానికి కలుగజేసినందుకు శాలువాతో సత్కరించి వారి కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు పేద ప్రజల పక్షపాతి అని రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా నారా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని ప్రపంచం గర్వించదగిన నేతలలో చంద్రబాబునాయుడు ఎవరు కనీవినీ ఊహించని రీతిలో కొండ్రు వెంకటేశ్వరరావు వెంకట్రావమ్మ దంపతుల స్వగృహానికి విచ్చేయడం సంబరమాశ్చర్యాలకు గురిచేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## హార్టికల్చర్ కాంక్లేవ్ -2025. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి
**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు (ప్రశ్న న్యూస్ )** జిల్లా కేంద్రం లో శుక్రవారం పట్టణం లోని ప్రవేటు ఎస్ పీ సి పెవిలియన్ కన్వెన్షన్ హాల్ నందు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు మామిడి అమ్మకం దారులు కొనుగోలు దారులు, చిత్తూరు హార్టికల్చర్ కాంక్లేవ్ -2025. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు డి ఆర్ ఓ.మోహన్ కుమార్ తో కలసి శుక్రవారం జిల్లా కేంద్రం లో నిర్వహించే మామిడి అమ్మకం దారులు కొనుగోలు దారులు, చిత్తూరు హార్టికల్చర్ కాంక్లేవ్ - 2025. కార్యక్రమానికి సంబంధించి వ్యవసాయ అనుబంధాల శాఖలు, పౌర సరఫరాల శాఖ డి ఎస్ ఓ,డి,యం, డిఆర్డీఏ,డి యల్ డి ఓ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో నిర్వహించే మామిడి కొనుగోలు దారులు, అమ్మకం దారులు ఎగుమతి అవకాశాలకు సంబంధించి రైతుల తో నిర్వహించే కార్యక్రమంలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావులేకుండా వ్యవసాయ అనుబంధాల శాఖల అధికారులు సమన్వయతో పని చేసి విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను వారు సంక్రాంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు , సుమారు 5 వందల మంది రైతులు పాల్గొనున్నారని తెలిపారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ, పట్టు పరిశ్రమ శాఖ జెడి,శోభారాణి,ఉద్యాన శాఖ డి డి మధుసూదన్ రెడ్డి, డి ఎస్ ఓ.శంకరన్,డి యం.సివిల్ సప్లైస్ మేనేజర్ బాలకృష్ణ,ఏ పిడీ డిఆర్డీఏ రవి,డియల్ డి ఓ.రవికుమార్ పాల్గొన్నారు

# సన్న బియ్యం పథకంలో అర్హులైన వారి అందరికీ రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయాలి

- రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- వేసవి నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



**మహబూబాబాద్ (ప్రశ్న న్యూస్)** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, తో కలిసి జిల్లాలో ఆకస్మిక పర్యటనలు చేశారు. నెల్లికుదురు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు దారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.దరఖాస్తుదారులకు కావలసిన అన్ని ఏర్పాట్లను సేవా కేంద్రంలో ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఈ పథకంలో వర్తించే అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. నెల్లికుదురు మండలం రేషన్ దుకాణం నెంబర్ 1, ను తనిఖీ చేసి డీలర్ మద్ది బుజ్జమ్మ తో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన రేషన్ కార్డు దారులందరికి అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు ఎండాకాలం నేపథ్యంలో తగిన ఏర్పాట్లను రైతులకు కల్పించాలని సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రస్తుత ఎండాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్స్ పరిధిలలో ముందస్తు వైద్య క్యాంపులు నిర్వహించాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యపరంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ మండలం, జరుపులతండ గ్రామ పంచాయతీ, పరిధిలోని చీకటి చింతల తండలోనీ సన్న బియ్యం లబ్ధిదారులైన బానోతు గోవింద్ గృహంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితర అధికారులు,ఈ సందర్భంగా కలెక్టర్ గోవిందు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారుడు బానోత్ గోవిందు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి పేదవాడి కుటుంబం కడుపునిండా భోజనం చేయడం జరుగుతుందని, ఈ పథకం ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, నెల్లికుదురు తాసిల్దార్ రాజు, మహబూబాబాద్ తాసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## వేములవాడ బార్ అసోసియేషన్
# అధ్యక్ష పదవీ ఉత్కంఠకు తెర

- ఎట్టకేలకు కుదిరిన సయోధ్య
- చెరో 6 నెలలు అధ్యక్ష పదవీ
- ఒప్పుకున్న అధ్యక్ష పదవికి పోటీ చేసిన అభ్యర్థులు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం బార్ అసోసియేషన్ హాల్లో జరగగా అధ్యక్ష పదవికి పోటీ చేసిన గుండా రవి,గుడిసె సదానందం లకు సమానంగా 48 ఓట్లు రావడంతో ఎన్నిక "టై" అయింది.దీంతో ఎన్నికల అధికారి ఇద్దరి అభ్యర్థులతో చర్చలు జరపగా ఇరువురు సభ్యులు ఒప్పుకోకపోవడంతో ఎన్నికను ఎన్నికల అధికారి కేశన్నగారి గోపికృష్ణ వాయిదా వేశారు.గురువారం మరొకసారి ఎన్నికల అధికారి ఇద్దరు సభ్యులతో సమావేశం నిర్వహించగా శాంతియుత వాతావరణం లో ఇరువురు సభ్యులు చెరో ఆరు మాసాలపాటు అధ్యక్ష పదవి లో కొనసాగుటకు ఒప్పుకున్నారు. మొదటి ఆరు నెలలు గుండా రవి,అనంతరం ఆరు నెలలు గుడిసె సదానందం పదవిలో కొనసాగేందుకు ఒప్పందం కుదిరింది.దీంతో బుధవారం నుండి ఉత్కంఠకు దారి తీసిన అధ్యక్ష ఎన్నికలకు తెరపడింది.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలి

- సిరిసిల్ల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు : చౌటుపల్లి వెంకటేష్
- తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన వెంకటేష్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని గురువారం హైదరాబాద్ లోని మీడియా అకాడమీ లో సిరిసిల్ల ప్రెస్ క్లబ్ కార్యవర్గం సభ్యులు,జర్నలిస్ట్ చౌటుపల్లి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి, తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని, త్వరితగతిన అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎంపీ ఈటెలను కలిసిన నాచారం నాయకులు



నాచారం (ప్రశ్న న్యూస్) అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమనికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసి ఆహ్వాన పత్రిక అందచేసిన బీజేపీ నాయకులు కాటేపల్లి రవీంద్ర రెడ్డి , రాగిరీ మోహన్ రెడ్డి, కో-ఆర్డినేటర్ ఏర్పుల నాగరాజు, బీజేపీ అధ్యక్షుడు కొమ్మగాళ్ల నవీన్, మల్క ప్రకాష్, అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు ఏర్పుల నర్సింగ్ రావు, ప్రధాన అధ్యక్షులు మింద్రాల స్వామి నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీమూర్తి నాగరాజు, ఆర్ కె నాయుడు, వీర ప్రతాప్,ఉదయ్ కిరణ్ రెడ్డి ,బాల కృష్ణ తదితరులు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా
# భాజపా ప్రభుత్వం

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు
- భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు: జక్కుల తిరుపతి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ రూరల్ మండలం,బొల్లారం గ్రామంలో సుమారు రూ.5 లక్షల నిధుల సీసీ రోడ్డు కి బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, గడపగడపకూ సిసి రోడ్డు వేసి గ్రామాలను అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో కేంద్రమంత్రి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కృత నిశ్చయంతో ఉన్నారని,రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో గ్రామాలను అభివృద్ధి పరచడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు చెట్టిపల్లి రవికిషోర్, మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, భూత్ అధ్యక్షులు కంకణల రాజు, మండల నాయకులు సండే సారి మల్లిఖార్జున్,మండల కార్యవర్గ సభ్యులు వినోద్, గౌతమ్,బిజెపి సీనియర్ నాయకులు ఆకుల బాబు, మంద రాజేందర్,తోట శేఖర్, మల్లారం తిరుపతి,ఉప సర్పంచ్ అవునూరి తిరుపతి, నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలను ఇబ్బంది పెట్టకుండా
# మున్సిపాలిటీల ఆదాయం పెంచాలి

- మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలి
- మున్సిపల్ కమిషనర్లు ఫీల్డ్ విజిట్ తప్పనిసరిగా చేయాలి
- అన్న క్యాంటీన్ల నిర్వహణ సజావుగా ఉండేలా సమీక్షించాలి
- మున్సిపాలిటీల రాబడిని రూ. 500 కోట్లకు పెంచినందుకు సిబ్బందికి ధన్యవాదాలు
- పొంగూరు నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి




**విజయవాడ ( ప్రశ్న న్యూస్ )** మున్సిపాలిటీలు పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ లో మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపు ను నిర్వహించారు.. ఆ వర్క్ షాపుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే ఖర్చుపెట్టే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో ట్యాక్స్ రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్లు పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ లతో పాటు త్రాగు నీరు, స్ట్రీట్ లైట్ లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు. గతేడాది కంటే ఈసంవత్సరం పన్నుల వసూళు రూ. 500 కోట్లు ఎక్కువగా వసూలు చేసినందుకు మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పన కు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. 200 రోజుల లోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాల్టీల్లో ఎస్టాబ్లిష్ మెంట్ మౌలిక వసతుల కల్పనలో ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో గత 2014-19 సంవత్సరాల్లో పన్నుల వసూళ్లలో మేము కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల రూ. 1,067 కోట్లు నెల్లూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకురాగలిగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు.2014-19 సంవత్సరాల్లో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా నేనే పని చేశానని ఆ సమయంలో రూపాయి కూడా మున్సిపాలిటీల్లో పన్నులు పెంచలేదన్నారు. లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచామన్నారు, దానివల్ల 700 కోట్ల రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి లభించిందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో అప్పటిలో రూ. 1,500 కోట్ల వరకు ఎస్సీ ఎస్టీ నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు.. నేను ఇప్పటికి కూడా నెల్లూరు మున్సిపల్ పన్నుల ఆదాయం ఎంత పెరిగింది, ఎంత వసూలు చేసారు అనేది కూడా సమీక్షిస్తానన్నారు. 50% స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా, మున్సిపల్ శాఖ ద్వారా 50% యంత్రాల కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్ కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నేను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్ళినప్పుడు కూడా వాళ్లు సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్స్, వాటర్, లైట్స్ ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలిస్తానన్నారు. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను మన దగ్గర అమలు చేస్తామన్నారు. 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2 లోపు తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు. అమృత్, ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు. వేసవి కాలంలో మహిళలు త్రాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అన్న క్యాంటీన్లో నిర్వహణపై కూడా రెగ్యులర్ గా పరిశీలించేలా స్పెషల్ ఫోకస్ పెట్టాలని మంత్రి నారాయణ అన్నారు.

# ప్రజలకు అండగా జగిత్యాల జిల్లా పోలీసులు

- 25 లక్షల బంగారు ఆభరణాలు దొంగిలించిన అంతర్ జిల్లా దొంగ అరెస్ట్: జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్
- 28.6 తులాల బంగారు ఆభరణాల దొంగ సొత్తును పట్టుకొని రికవరీ చేసిన జగిత్యాల పట్టణ ఎస్ ఐ వేణుగోపాల్ బృందం
- ప్రతిభ కనబరిచిన జగిత్యాల పట్టణ పోలీసు బృందంకు రివార్డు అందజేసిన ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్)** 25 లక్షల బంగారు ఆభరణాలు దొంగిలించిన అంతర్ జిల్లా దొంగ బక్క శెట్టి కొమరయ్య స్వస్థలము రాజారం గ్రామం మల్యాల మండలం జగిత్యాల. ఇతను మొదటగా హైదరాబాద్ లోని కోటి లో గల కింగ్ లారీ ట్రాన్స్పోర్ట్ లో పనిచేసి అతని యజమాని జీతం ఇవ్వడం లేదని మొట్టమొదటగా లారీలోని పాటలు పాడె డెక్కును దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలుకు వెళ్లి వచ్చినాడు. మరల హైదరాబాద్ లో పలు దొంగతనాలు చేసి పోలీసువారికి దొరికి చంచల్ గుడా జైలుకు వెళ్లి వచ్చినాడు బయటకు వచ్చిన తర్వాత దొంగతనాన్ని తన వృత్తిగా ఎంచుకొని వివిధ ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినాడు. 2018-2021 వరకు వరంగల్ సెంటర్ జైల్లో ఉండి వచ్చినాడు ఇట్టి నేరస్థుడు ఇప్పటి వరకు 25 దొంగతనాల కు చేయడ%శీ% జరిగింది. జగిత్యాల పట్టణం లోని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసి తేదీ 2025 ఏప్రిల్ 9 రోజున జగిత్యాల పట్టణ పోలీస్ వారు కొత్త బస్టాండ్ చౌరస్తా ఏరియాలో వాహన తనిఖీ చేస్తుండగా సమయం 06:00 గంటలకు అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న నెరస్తున్ని పట్టుకుని విచారించగా అతని వద్ద బంగారు నగలు పట్టుబడగా పంచుల సమక్షం లో పూర్తి విచారణ చేసి అనంతరం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనైనదని తెలిపారు. నేరస్థుడు ప్రత్యేకించి దొంగతనాలు చేయడానికి అతని వద్ద ఎలాంటి వస్తువులను తీసుకునిపోడు అతిగా మద్యం తాగి దొంగతనానికి వెళ్ళిన ప్రాంతంలో దొరికిన వస్తువులతోనే తలుపుల యొక్క తాళాలు గొల్లంలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతుంటాడని తెలిపారు. జగిత్యాల జిల్లా లో నేరస్థుడు 2025 మార్చి 28 తేదీన అరవిందనగర్ లో, 2025 మార్చి 16 తేదీన హనుమాన్ వాడ లో, 2025 జనవరి 18 తేదీన పురాణిపేటలో, 2025 ఫిబ్రవరి 16 తేదీన గణేష్ నగర్, 2025 ఫిబ్రవరి 23 తేదీన పద్మనగర్,2025 మార్చి 7 తేదీన గోవిందుపల్లి, 2025 మార్చి 18 తేదీన కృష్ణనగర్లో ఇలా పలు దొంగతనలకు పాల్పడి బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లినాడు అని తెలిపారు. పైన తెలిపిన అన్ని కేసులలో రికవరీ అయిన మొత్తం బంగారం - 286.570 గ్రాములు(28.6 తులాలు) విలువ అందాద 25,00,000/- రూ?? అని తెలిపారు.ఇట్టి దొంగను పట్టుకొని అతని వద్ద నుండి దొంగ సొత్తును రికవరీ చేయడానికి ప్రతిభ కనబరిచిన జగిత్యాల పట్టణ ఎస్ ఐ వేణుగోపాల్ బృందం కిరణ్, గీత, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ లు విశాల్, జీవన్, మల్లేష్ ,గంగాధర్, సంతోష్, రాజిరెడ్డి జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ రివార్డు అందజేసి అభినందించారని తెలిపారు.




# నేడు డయల్ యువర్ డీఎం



**ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముషీరాబాద్ ఆర్టీసి డిపో పరిసర ప్రాంతంలో నివసించే ప్రజలకు, ప్రయాణికులకు రవాణా సమస్యలపై శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వ హించనున్నట్లు ముషీరాబాద్ డిపో మేనేజర్ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం( 11-04-2025)సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సర్వీసు సేవలకు సంబంధించి సమస్యలు, సలహాలు, ఫిర్యాదులు చేసేందుకు 9959226418 కు సంప్రదించాలని కోరారు.

## జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

- మానసాని కృష్ణారెడ్డి డిజెఎఫ్ జాతీయ అధ్యక్షులు




**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపెల్లి కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు ఒకరోజు రిలే దీక్ష ఏర్పాటు చేయడం జరిగింది అని పెద్దపెల్లి జిల్లా డీజేఎఫ్ అధ్యక్షులు కల్లెపెల్లి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ హాజరై మాట్లాడుతూ... జర్నలిస్టుల పైన పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఫలాల అందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై తమకు నమ్మకం ఉందని ప్రతి జర్నలిస్టుకి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని, వార్తలు రాసిన జర్నలిస్టుల పైన అక్రమ కేసులు పెట్టడం సరికాదని అన్నారు. ఒకరోజు రిలే దీక్ష కార్యక్రమం అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు వినతిపత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి దేవి రాజలింగు, రాష్ట్ర కార్యదర్శి దాసరి రాజేశం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పిల్లి రాజమౌళి, పెద్దపల్లి జిల్లా కమిటీ, రామగుండం నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సభ్యులు, పెద్దపల్లి నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మంథని మండల బి ఆర్ ఎస్ పార్టీ
# ప్రధాన కార్యదర్శిగా వేముల లక్ష్మణ్.



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మండలంలోని ఓదాల గ్రామానికి చెందిన వేముల లక్ష్మనను బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ. పేద ప్రజలకు అండగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశ అనుసారం వేముల లక్ష్మన్ను నియమిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏ గోల శంకర్ గౌడ్ నియమాక పత్రం అందేశారు నాపై ఉంచిన నమ్మకాని వమ్ము చేయకుండా నా వంతు సేవను కర్తవ్యాన్ని తూచా తప్పకుండా పార్టీ కోసం పని చేస్తాను. నాకు ఈ పదవి ఇచ్చినా పుట్ట మదన్నకు ఏగోలపు శంకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (ప్రశ్న న్యూస్)నియోజకవర్గ ప్రజల సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి అదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే ప్రవీణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వ పాలనను చేరువ చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.స్వయంగా ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామన్న ఎమ్మెల్యే అన్నారు.ప్రజా దర్బార్ లో వచ్చే ఫిర్యాదులను వంద శాతం పరిష్కరించేలా అధికారులు పని చేయాలని ఈ సందర్భంగా అధికారులు కు ఆదేశించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో బేగం ఎంపీడీవో హనుమా రెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం తూకంలో
# పారదర్శకంగా ఉండాలి

**- నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు**

**- మెదక్ పాతూరు ఐ.కె.పి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీలో కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా పరిశుభ్రం చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మద్దతు ధర పొందాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ మండలంలోని పాతూరులో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రంలో కలెక్టర్ , రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు ప్యాడి క్లీనర్ మిషన్లో వడ్లు పోసి శుభ్రపరిచారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వెల్లడించారు. జిల్లాలో రబీ సీజన్ కు గాను 480 కొనుగోలు కేంద్రాల ద్వారా వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్స్ అందుబాటులో ఉంచామని రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, ప్యాడి క్లీనర్ల ద్వారా శుభ్రపరచుకుని తేమ శాతం 17 ఉండేలా చూసుకుని విక్రయించిన ఎడల మద్దతు ధర లభిస్తుందని సూచించారు. తక్కువ టైంలోనే ధాన్యం డాడీ క్లీనర్స్ ద్వారా శుభ్రం చేయవచ్చని క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసుకోవడం జరిగిందని రైతులు ఇట్టి విషయాన్ని కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ధాన్యాన్ని శుభ్రపరుచుకోవాలి అన్నారు.ప్రభుత్వం గ్రేడ్ ఏ రకంధాన్యానికిక్వింటాలుకురూ.2320లిసాధారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఇక్కడ అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఐకెపి మహిళలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు "నారీ శక్తి"తో
# చట్టసభల్లోకి: బండి పద్మ

**- రాజ్యాధికారమే లక్ష్యం, మున్నూరు కాపు మహిళలు**



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** దేశ రాజకీయాల్లో తొలిసారిగా పెద్ద మార్పులే చోటు చేసుకుంటున్నాయి.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించినదే మహిళా బిల్లు.సెప్టెంబర్ 29న రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో "నారీశక్తి వందన్"చట్టం పురుడు పోసుకుంది.మహిళ రిజర్వేషన్ 454 మంది సభ్యులు మద్దతు తెలుపగా, రాజ్యసభలో 214 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ గుర్తు చేశారు.రాజ్యాధికారమే లక్ష్యంగా మున్నూరు కాపు మహిళలు నడుం బిగించినట్లు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ మరో సారి స్పష్టం చేశారు.నిన్న గురువారం సికింద్రాబాద్ బోయిన్ పల్లి లోని రాజరాజేశ్వరి గార్డెన్ లో జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా పద్మ మాట్లాడారు.ఈనెల 13న జలవిహార్ లో రాష్ట్రస్థాయి మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు,ప్రతి నిధుల సమావేశాన్ని మున్నూరు కాపు గర్జన కార్యాచరణ కమిటీ నిర్వహించనున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఈ సమావేశానికి మున్నూరు కాపు మహిళా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మున్నూరు కాపు సింహగర్జన పేరుతో మే నెలలో పరేడ్ మైదానంలో సుమారు 10 లక్షల మందితో సభను పెద్దలు నిర్వహిస్తున్నారు అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన నేపథ్యంలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు,మున్నూరు కాపు మహిళలకు అన్ని రాజకీయ పార్టీలు అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బీసీ నాయకుడు ముఖ్యమంత్రిగా చేయడంలో మున్నూరు కాపు పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన విషయంలో మున్నూరు కాపులకు అన్యాయం చేస్తుందని బండి ఆరోపించారు.బీసీలు ఇప్పటికైనా వెనుకబాటుతనాన్ని వీడి రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటూ రాజ్యాధికారం చేపట్టే దిశగా ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, సెక్రటరీ పోకల నిర్మల, ఉపాధ్యక్షురాలు అరుణ,గీత, సెక్రటరీ సునీత,శేర్లింగంపల్లి ఇన్చార్జి శ్రీలత,సోషల్ మీడియా రాష్ట్ర ఇన్చార్జ్ సంధ్యారాణి,బాల్నగర్ ఇన్చార్జి శివరంజని,జూబ్లీహిల్స్ ఇన్చార్జ్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## స్లాట్ విధానంతో ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ విజయవంతం: స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగం డిఐజి, జాయింట్ ఐ జి మధుసూదన్ రెడ్డి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ విధానంతో ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ విజయవంతమైందని ఆ విభాగం డిఐజి, జాయింట్ ఐజి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ విధానంతో చేపట్టిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా రిజిస్ట్రార్ సి.హెచ్ అశోక్ కుమార్ తో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డి ఐ జి, జాయింట్ ఐజి మధుసూదన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా రిజిస్ట్రా ర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో ప్లాట్ల రిజిస్ట్రేషన్ పక్రియను మరింత సులభతరం చేసేందుకు కొత్తగా స్లాట్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రవ్యాప్తంగా 22 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో గురువారం స్లాట్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, వల్లబ్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చేపట్టిన స్లాట్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిస్థాయిలో విజయవంతమైందన్నారు. ఈ స్లాట్ విధానంతో గంటల తరబడి నిరీక్షణ లేకుండా రిజిస్ట్రేషన్ పక్రియ త్వరితగతిన పూర్తవుతుందని తెలిపారు. అలాగే ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా క్రయవిక్రయదారులు సులభంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో స్లాట్ విధానంతో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న కొనుగోలుదారుడికి విక్రయ దారుడితో పత్రాలను అందజేయించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్లు మధు బాబు, రేణుక, అధికారులు పాల్గొన్నారు.

## ఐఎన్ టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సంపత్



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని మండలం గుమ్మనూరు గ్రామానికి చెందిన మంథని సంపత్ ను ఐఎన్ టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్జీ2 ఓసిపి 3 లో ఈపీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మంథని సంపత్ నియామకం పట్ల పలువురు హర్ష చేశారు. ఈ సందర్భంగా మంథని సంపత్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తానని కార్మిక సంక్షేమమే ఏజెండగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఐటీ శాఖ మంత్రిదుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## నాలుగు కిలోమీటర్లు వెళ్లి పనిచేసిన గిట్టుబాటు కాని ఉపాధి కూలి.

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్.**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు దాదాపు నాలుగు కిలోమీటర్లు అడవి ప్రాంతంలోకి వెళ్లి ఉపాధి హామీ పనులు చేస్తున్నారు.ఈరోజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అడవిలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉపాధి కూలీలు దాదాపు నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో మండుటెండలో పనిచేసినా కూలీలకు రోజు వారి కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు. దాదాపు 270రూ.లు మాత్రమే కూలీ వేతనం అందుతుందని అన్నారు.

వేసవికాలం కావడం వలన భూమి గడ్డపార పారలకు తెగకపోవడంతో ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం కూలి పడటం లేదని అన్నారు. ఉపాధి కూలీలు ఇంటికి వెళ్లేసరికి మిట్ట మధ్యాహ్నం అవుతుందని ఎండంత కూలీల మీదనే పోతుందని దీనివల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు .పాలకులు ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి కొలతలతో సంబంధం లేకుండా కనీస రోజువారి వేతనం 600 రూపాయలు ఇచ్చి పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో ఉపాధి కూలీలతో పెద్ద యేత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ రామడుగు గ్రామంలో ఐకెపి

**- ఏపీఎం సునీత ఆధ్వర్యంలో ప్రారంభించిన ఎమ్మార్వో మాలతీ,ఎంపీడీవో బాలకృష్ణ**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల రామడుగులో ఐకెపి ఏపీఎం సునీత ఆధ్వర్యంలో ప్రారంభించిన ఎమ్మార్వో మాలతీ, ముఖ్యఅతిథిగా ఎంపీడీవో బాలకృష్ణ పాల్గొన్నారు. ధర్పల్లి మండల కేంద్రలో పసుపు పరిశోధన కేంద్రం వద్ద వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎమ్మార్వో మాలతి కొబ్బరికాయలు కొట్టి కాంటాను ప్రారంభించారు. ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఏ ఆపద ఉన్న ఏ సమస్య వచ్చిన ఎమ్మార్వో, ఎంపీడీవోలకు ఫోన్ చేసి క్లియర్ చేసుకోవాలి జాగ్రత్తగా కొనుగోలు కేంద్రం నడపాలి రైతులకు ముఖ్యంగా మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వరి కొనుగోలు కేంద్రంలో తాలూ తప్ప లేకుండా మట్టి లేకుండా చేసుకుని శుభ్రమైన వరీ ధాన్యం కొనుగోలు కేంద్రం కు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఆమె అన్నారు.ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ మహిళలు ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో రైతులు వరీ ధాన్యాన్ని అమ్ముకోవాలి దళారులను నమ్మి మోసపోవద్దు ఈ కేంద్రంలో వరీ దాన్ని ఆమీమ్మినట్లయితే మద్దతు దర వారం రోజుల్లో అమ్మీ న మద్దతు ధర అకౌంట్ లో వస్తుంది దానికి తోడుగా సన్నాపూ వరికి బోనస్ 500 రూపాయలు వస్తాయి కాబట్టి మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు.ఐకెపి ఎపిఎం సునీత మాట్లాడుతూ ఈ కేంద్రంలో వరీ ధాన్యన్ని ఆమ్మినట్లయితే వారికి బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి తేమశాతం 17% ఉండాలి సీరియల్ నంబర్ ప్రకారం రైతులకు కాంటా నడుస్తుంది కాబట్టి ఎవరు కూడా దళారుల వద్ద వరి దాన్యాన్ని ఆమె సూచించారు. ముఖ్యంగా మహిళలకు వరి కొనుగోలు కేంద్రాలను ఇచ్చిన మన ఎమ్మెల్యే భూపతి రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాలతి,ఎంపీడీవో బాలకృష్ణ, అరుణ, లావణ్య, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాండెడ్ లేబర్ వ్యవస్థను పూర్తి స్థాయిలో నిర్మూలించాలి

**- అన్నీ శాఖల అధికారులు దృష్టి సారించండి : కలెక్టర్ తమీమ్ అన్సారియా**



**ప్రకాశం (ప్రశ్న న్యూస్)** జిల్లాలో బాండెడ్ లేబర్ వ్యవస్థ ను పూర్తి స్థాయిలో నిర్మూలన జరగాలి అని అన్ని శాఖల అధికారుల దృష్టి సారించండి అని అన్నారు. బాండెడ్ లేబర్ వ్యవస్థ నుండి విముక్తి కాబడిన వారికి పునరావాసం కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషిచేయాల్సిన భాద్యత అందరిపై వుందని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో బాండెడ్ లేబర్ సిస్టం రద్దు యాక్ట్ 1976 పై అవగాహన కల్పించేందుకు అన్నీ శాఖల జిల్లా అధికారులకు, తహసిల్దార్లకు జిల్లా స్థాయి వర్క్ షాప్ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ వర్క్ షాప్ లో కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో బాండెడ్ లేబర్ వ్యవస్థను పూర్తి స్థాయిలో నిర్మూలించేలా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడంతో పాటు బాండెడ్ లేబర్ వ్యవస్థ నుండి విముక్తి కాబడిన వారికి పునరావాసం కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషిచేయాల్సిన భాద్యత అందరిపై వుందన్నారు.

# ధర్పల్లి మండల కేంద్రంలో
# వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



**ధర్పల్లి (ప్రశ్నా న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఐకెపి ఏపీఎం సునీత ఆధ్వర్యంలో ప్రారంభించిన ఎమ్మార్వో మాలతీ, ముఖ్యఅతిథిగా ఎంపీడీవో బాలకృష్ణ పాల్గొన్నారు. ధర్పల్లి మండల కేంద్రలో పసుపు పరిశోధన కేంద్రం వద్ద వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎమ్మార్వోమాలతి కొబ్బరికాయలు కొట్టి కాంటాను ప్రారంభించారు. ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఏ ఆపద ఉన్న ఏ సమస్య వచ్చిన ఎమ్మార్వో, ఎంపీడీవోలకు ఫోన్ చేసి క్లియర్ చేసుకోవాలి జాగ్రత్తగా కొనుగోలు కేంద్రం నడపాలి రైతులకు ముఖ్యంగా మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వరి కొనుగోలు కేంద్రంలో తాలూ తప్ప లేకుండా మట్టి లేకుండా చేసుకుని శుభ్రమైన వరీ ధాన్యం కొనుగోలు కేంద్రం కు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఆమె అన్నారు.ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ మహిళలు ఏర్పాటు చేసిన ఫ్వరి కొనుగోలు కేంద్రంలో రైతులు వర్రి ధాన్యాన్ని అమ్ముకోవాలి దళారులను నమ్మి మోసపోవద్దు ఈ కేంద్రంలో వరీ దాన్ని ఆమీమ్మినట్లయితే మద్దతు దర వారం రోజుల్లో అమ్మీ న మద్దతు ధర అకౌంట్ లో వస్తుంది దానికి తోడుగా సన్నాపూ వరికి బోనస్ 500 రూపాయలు వస్తాయి కాబట్టి మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. ఐకెపి ఎపిఎం సునీత మాట్లాడుతూ ఈ కేంద్రంలో వరీ ధాన్యన్ని ఆమ్మినట్లయితే వారికి బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి తేమశాతం 17% ఉండాలి సీరియల్ నంబర్ ప్రకారం రైతులకు కాంటా నడుస్తుంది కాబట్టి ఎవరు కూడా దళారుల వద్ద వరి దాన్యాన్ని మ్మొద్దని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాలతి, ఎంపీడీవో బాలకృష్ణ, ఐకెపి ఎపిఎం సునిత, అధ్యక్షురాలు లావణ్య, లక్ష్మి, కవిత, విష్ణు, రమేష్, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ద

# ఆయుర్వేద కంపౌండర్లకు అన్యాయం

**- 20 ఏళ్ల తర్వాత అర్హులు కాదంటూ ప్రభుత్వం జీవో జారీ**







**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** ఆయుష్ విభాగంలో గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిన ఆయుష్ కాంపౌండర్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డి ఫార్మసీ లేదా బి ఫార్మసీ అర్హత ఉండాలని 2025 మార్చి 28న జీవో నంబర్ 65 విడుదల చేసింది.దీనివల్ల రాష్ట్రంలో గత 20 సంవత్సరాల నుండి ఆయుష్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కాంపౌండర్ ఉద్యోగులను నిరాశకు గురి చేసింది.2005 సంవత్సరం జనవరి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆయుష్ శాఖలో ఖాళీగా ఉన్న కాంపౌండర్ల ఉద్యోగాలను కాంట్రాక్ట్ ప్రతిపదన నియమించేందుకు అప్పటి ప్రభుత్వం జీవో 318 జారీ చేసింది. ఈ జీవో ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చెందిన దాదాపు 120 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో కాంపౌండర్ ఉద్యోగాలను పొందారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో ఆయుష్ శాఖలో కాంట్రాక్ట్ ప్రతిపదన పనిచేస్తున్న కాంపౌండ్లను పర్మినెంట్ చేశారు. కానీ తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసి దానిలో పనిచేస్తున్న కాంపౌండర్లను సర్టిఫికెట్ పరిశీలన అనంతరం రెగ్యులర్ చేయకపోవడంతో కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు వెళ్లడం జరిగింది. ఆయుష్ కాంపౌండ్లను ఆరు వారాల్లో రెగ్యులర్ చేయాలని 2024 అక్టోబర్ 18న హైకోర్టు తీర్పునిచ్చింది.కానీ ప్రభుత్వం గానీ పట్టించుకోవడం లేదు. ఆకస్మత్తుగా 2025 మార్చి 28న ఆయుర్వేదిక్ ఫార్మసిస్ట్ ఉద్యోగులకు డి ఫార్మసీ గాని బి ఫార్మసీ గాని ఉండాలని జీవో జారీ చేసింది కానీ ఎక్కడైనా కొత్త జీవో జారీ చేస్తే కొత్త గా తీసుకోవాల్సిన ఉద్యోగులకు ఆ జీవో వర్తిస్తుంది కానీ 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంపౌండర్లకు ఈ జీవోని అమలు చేయాలని చూడడం దుర్మార్గమని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఆయుర్వేద హెూమియో కాంపౌండర్లు అందరూ ఉద్యోగం చేస్తూ ఒక సంవత్సరం సర్టిఫికెట్ కోర్సును సైతం పూర్తి చేశారు. 2005లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం ఉద్యోగంలోకి వచ్చిన ఆయుర్వేద కాంపౌండర్ లను సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసి 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంపౌండ్లకు డి ఫార్మసీ, బి ఫార్మసీ సర్టిఫికెట్ ఉండాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిబంధనను రాజకీయ పార్టీ నేతలు, ఉద్యోగ సంఘ నేతలు, మేధావులు విద్యావేత్తలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం మరొకసారి పరిశీలన చేసి ఆయుష్ కోర్స్ సర్టిఫికెట్ ఉన్న వారిని పరిగణలోకి తీసుకొని 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆయుర్వేదిక్ కాంపౌండర్లను రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు. రాష్ట్రంలో 58 మంది హెూమియో కాంపౌండర్లు ఉద్యోగం చేస్తున్నారు వీరి నెల వారి జీతం 19,500గా ఉంది. మాకు ఉద్యోగం ఉద్యోగం పర్మినెంట్ చేయాలి.

**దోర్నాల మురళి ఆయుర్వేదిక్ ఫార్మాసిస్ట్ ధర్పల్లి.**

నేను ఉద్యోగంలో చేరేటప్పుడు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఆయుష్ కాంపౌండర్ ఉద్యోగం పొందాను.కానీ ఇప్పుడు ప్రభుత్వం కాంపౌండర్ పని చేయాలంటే డి ఫార్మసీ లేదా బి ఫార్మసీ ఉండాలని అంటుంది,కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి రోగులకు మెరుగైన వైద్యం అందించామని, ప్రభుత్వం తమ జీవితాలను దృష్టిలో పెట్టుకొని ఈ నిబంధనను తొలగించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## కొదురుపాక అంగన్వాడీ కేంద్రం లో ఫోషణ పక్షం వేడుకలు

**- జిల్లా సంక్షేమ అధికారి :లక్ష్మీ రాజం - సీడీపీవో: సౌందర్య**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, కొదురుపాక అంగన్వాడీ కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాస పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 8 నుండి 22 తారీఖు వరకు పోషణ మాస ఉత్సవాలు ఉంటాయని, అందులో భాగంగానే హ్యాండ్ వాష్ ఎలా అని,పరిశుభ్రత పై తల్లులకు అవగాహన కల్పించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తీసుకునే పోషకాహారాల గురించి తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో ప్రత్యేకమైన పోషహారాలు ఆహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రాజెక్ట్ సిడిపిఓ సౌందర్య, సూపర్వైజర్ శంకరమ్మ, కొదురుపాక అంగన్వాడీ టీచర్లు పద్మ, చంద్రకళ,సూర్య, లక్ష్మి, ఆయాలు,హెల్త్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాల 5 ఎకరాల 23 గుంటల


# అసైన్డ్ భూమి కబ్జా

- మానేపల్లి రియాల్టీ అండ్ ఇన్ఫ్రా పేరుతో కబ్జాల బాగోతం
- ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అపార్ట్మెంట్ల నిర్మాణం
- లక్షలు పెట్టి కొన్న వినియోగదారుల పరిస్థితి ఏమిటి.?
- ప్రభుత్వ అసైన్ భూములను కబ్జా చేస్తే కలెక్టర్ మౌనమెందుకు
- ప్రభుత్వ భూములలో నిర్మాణ అనుమతులు ఇచ్చిన అవినీతి అధికారులపై చర్యలు ఉండవా.?
- జిఓ నెంబర్ 58, 59 పేరుతో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలి








GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

From
The Tahsildar
Abdullapurmet Mandal
Ranga Reddy District

To
The District Collector
Ranga Reddy District

Letter No. B/270/2025 dated 07-02-2025

Sub: Government Lands - Ranga Reddy District - Ibrahimpatnam Division - Abdullapurmet Mandal - Turkayamjal village - Sy.No. 212 - Adverse News Item published in Aadhab Hyderabad a Telugu Daily News Paper under a caption "Manepally, Bhuma..." - report submitted - Reg.

Ref: 1. Adverse News Item published in Aadhab Hyderabad a Telugu Daily News Paper under a caption "Manepally, Bhuma..." dated: 07-02-2025.
2. Report of the Additional Mandal Girdhawar, Abdullapurmet Mandal dated: 07-02-2025.

Kind attention is invited to the subject and references cited. In the reference 1st cited, an Adverse News Item is published in Aadhab Hyderabad a Telugu Daily News Paper under a caption "Manepally, Bhumaya..." alleging huge constructions by Manepally Realty and Infra Company and illegal regularizations under G.O.Ms.No. 58 and 59 in Government land bearing Sy.No. 212/1 situated at Turkayamjal village, Abdullapurmet Mandal.

2. In this regard, it is submitted that, the matter has been got enquired through the Mandal Girdhawar, Abdullapurmet Mandal and it is reported that, as per village revenue records i.e., Khasra pahani for the year 1954-55, the land bearing Sy.No. 212 total extent Ac. 41-42 gts situated at Turkayamjal village, Abdullapurmet Mandal is recorded as "Sarkari Cairan" i.e., Government Land. As such rights and title are absolutely vested with the Government.

3. It is submitted that, the said huge constructions/Apartments (under construction) falling in Government land bearing Sy.No. 212 of Turkayamjal village. The following conveyance deeds were executed by the then revenue authorities under G.O.Ms.No. 59.

Issued Under RTI ACT

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో ప్రభుత్వ భూములు యదేచ్ఛగా కబ్జా జరుగుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కేంద్ర బిందువుగా ప్రభుత్వ స్థలాలే మార్చేసిన కేటుగాళ్లపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ ప్రభుత్వ భూముల కబ్జాల వ్యవహారంలో అటెండర్ నుంచి ఐఏఎస్ స్థాయి అధికారి వరకు హస్తం ఉందనడంలో ఎలాంటి సందేహము లేకుండా పోతుంది. ముఖ్యంగా ఉన్నత అధికారుల కనుసైగల్లోనే వారు భారీగా అమ్ముడుపోయి నగర చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పరోక్షంగా అమ్మి వేశారన్నది బహిరంగ రహస్యమే. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర చుట్టుపక్కల ఉన్న దాదాపు ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు పూర్తిగా కబ్జా అయినాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పాపమంత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులదే అనడంలో అతిశయోక్తి లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా వైట్ చొక్కా రూపంలో భూ కబ్జాకు పాల్పడుతూ ఒకపక్క భక్తి మరోపక్క కబ్జాల బాగోతంతో మానేపల్లి రియాల్టీ అండ్ ఇన్ఫ్రా పేరుతో అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని తుర్కయంజాల్ గ్రామంలో 212/1 లోని 26 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని కబ్జా చేసి అక్రమ పద్ధతిలో అధికారులకు కావలసిన నైవేద్యం సమర్పించి అనుమతులు తీసుకువచ్చి నిర్మాణాలు చేయడం విడ్డూరంగా మారింది. కోట్ల విలువ చేసే అసైన్డ్ భూమి అసలు 5 ఎకరాల 23 గుంటలు ఎలా కబ్జా చేశారన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఓ ఉన్నత అధికారి అసైన్డ్ భూమి కబ్జాలో కీలకపాత్ర వహించినట్లు కబ్జాదారులకు పూర్తిగా సహకరించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అసైన్డ్ భూమిని కబ్జా చేశారని కాపాడాలని సాక్షాత్ అబ్దుల్లాపూర్ మెట్టు తహసిల్దార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు లెటర్ నంబర్. బి270/2025 తేదీ 7-2-2025 నాడు సమర్పించారు. అయితే ఇప్పటివరకు కలెక్టర్ దీనిపై మౌనం వహించడం పలు అనుమానాలకు తాగిస్తుంది. ఈ ప్రభుత్వ స్థలంలో కబ్జా చేసి నిర్మాణం చేపట్టిన మానేపల్లి రియాల్టీ అండ్ ఇన్ఫ్రా కు సంబంధించిన అనుమతులను పూర్తిగా రద్దు చేయాలని ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయినాయి అని దృష్టికి వస్తే మొదటగా స్పందించవలసింది జిల్లా కలెక్టర్ రె అయితే రంగారెడ్డి జిల్లాలో చాలా ప్రభుత్వ స్థలాలు కబ్జా అవుతున్న కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ మౌనం వహించడం చూస్తుంటే ముందుగానే ఈ కబ్జాల వ్యవహారం వాళ్ల దృష్టిలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. అందుకోసమే యదేచ్ఛగా కబ్జా చేస్తున్న పట్టించుకోవడం లేదని ప్రతిపక్ష నాయకుల ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే మానేపల్లి రియాల్టీ అండ్ ఇన్ఫ్రా పేరుతో ఏకంగా 5 ఎకరాల 23 గుంటల ప్రభుత్వ అసైన్డ్ భూమిని కబ్జా చేశారు. వందల కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా చేసి సమాజంలో పెద్ద మనుషులుగా వ్యవహరిస్తూ ఏకంగా ప్రభుత్వ స్థలాలను వ్యాపార స్థలాలుగా మార్చుకుంటున్న మానేపల్లి రియాల్టీ అండ్ ఇన్ఫ్రా ను రద్దుచేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. జీవో నెంబర్ 58, 59 ముసుగులో 5 ఎకరాల 23 గుంటలు ఎవరెవరి పేరుతో కబ్జా చేశారో తర్వాత కథనంలో పూర్తి వివరాలతో..

# అనుమతులు లేకుండా అదనపు నిర్మాణాలు

- శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ ప్రధాన రహదారి ఆరణలోసెల్లార్, రెండు ఫ్లోర్ల నిర్మాణం
- రెండు సార్లు నోటీసులు ఇచ్చినా యథేశ్చగా నిర్మాణం- అటు వైపు కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు

**శేరిలింగంపల్లి(ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు లంచాల దాహం తీరడం లేదని ప్రభుత్వా నియమనిబంధనలను గాలికి వదిలేయ్ అన్నట్లుగా టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహార శైలి మారిందని స్థానికులు అగ్రహ వ్యక్తం చేస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ ప్రధాన రహదారి ఆవరణలో అనుమతులు లేకుండా అదనంగా సెల్లార్, పైన రెండు ఫోర్లు నిర్మాణం చేపడుతున్నారు. దానికి తోడు పార్కింగ్ లేకుండా భవనం నిర్మిస్తున్నారు. నిత్యం వేలాదిగా వాహనాలు తిరిగే రద్దీ ప్రదేశం కావడంతో అనునిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది.

### 90 శాతం పూర్తయిన నిర్మాణం..

అనుమతులు లేకుండా కడుతున్న ఈ నిర్మాణం దాదాపు 90 శాతం వరకు పూర్తి కావస్తున్నది. ఇదిరకు అధికారులు రెండు సార్లు నోటీసులు ఇచ్చినా యథేశ్చగా నిర్మాణం కొనసాగుతుండడంపై పలు అనుమాలకు తావిస్తోంది. డిప్యూటీ కమిషనర్ కు టౌన్ ప్లానింగ్ ఏసీబికి ఇతర అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందినట్లు స్థానికులు గుసగుసలాడుతున్నారు. నోటీసులు ఇచ్చి కూడా కూల్చడం లేదని ఇదంతా మామూళ్ల మాయ అన్నట్లుగా అధికారులు వ్యవహరించడం జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ సైతం అక్రమ నిర్మాణాలకు వద్దాసు పలకడంతో కిందిస్థాయి అధికారులు సిబ్బంది రెచ్చిపోయి అక్రమ నిర్మాణాలకు పూర్తిగా తమ సహాయ సహకారాలు అందిస్తున్నారు.


OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION TS-bPASS

WORK COMMENCEMENT LETTER
(COMMENCEMENT OF THE BUILDING PERMISSION as per GHMC TS-bPASS Act)

Dear Sir/Madam,

Sub: GREATER HYDERABAD MUNICIPAL CORPORATION - Proposed construction of Individual Residential Building on Plot No/House No: 19 & 20, 1-57/1/C, Street/Road: Kondapur, Locality: Kondapur, Survey No: 206, Kondapur(V), Serilingampally Circle 20, Serilingampally Zone, Serilingampally(M), GHMC, Rangareddy(Dist) Post verification Completed - Permission letter for work Commencement - Reg.

Ref: 1. Your Building Application File No : 333298/GHMC/17934/2023 dated: 15-10-2023.
2. Post verification dt 11-10-2023.
3. This Office show cause Notice vide No 333298/GHMC/17934/2023 dt .




ఇంత జరుగుతున్నా ఉన్నత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## టీపీసీసీ ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కల్లేడ నరేష్ కుమార్ నియామకం



హైదరాబాద్( ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కల్లేడ నరేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తన నియమకానికి ఆమోదం తెలిపిన టీపీసీసీ ఫిషర్మెన్ కాంగ్రెస్ చీఫ్ మెట్టు సాయికుమార్ కు నరేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో, ఫిషర్మెన్ చీఫ్ మెట్టు సాయికుమార్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని మత్స్యకారులకు చేరువ చేసేందుకు కృషి చేస్తానని వారికి మత్స్యశాఖ తరపున ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి మత్స్యకారులకు మధ్య వారథిగా పనిచేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అధికారులు లేకున్నాఆఫీస్ రూముల్లో నాన్ స్టాప్‌గా తిరుగుతున్న ఫ్యాన్లు, లైట్లు,

- నెలకు లక్షల్లో విద్యుత్ బిల్లులు పే చేస్తున్న ప్రభుత్వం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు, సిబ్బంది



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) విద్యుత్ ఆదా చేయాలి ప్రభుత్వానికి నష్టం చేయొద్దు అన్న కనీస అవగాహన లేకుండా ప్రభుత్వ అధికారులు సిబ్బంది వ్యవహరించడంతో ప్రభుత్వానికి కోట్ల నష్టం వస్తుంది. శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని చందానగర్, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించే ఆఫీస్ రూముల్లో విధులు ముగించుకొని వెళ్లాక కూడా ఫ్యాన్లు, లైట్లు వెలుగుతూనే దర్శనమిస్తున్నాయి. విద్యుత్ ను ఆదా చేయాల్సిన అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రతి నెలా విద్యుత్ చార్జిలు లక్షల్లోనే వస్తుండడం గమనార్హం. కరెంట్ ఆదా చేస్తే మనకు కోతలు ఉండకపోగా విద్యుత్ ఆదా అవుతుందన్న కనీస అవగాహన లేకుండా ప్రభుత్వ అధికారులు ఎదురు నిర్వహించడం సిగ్గుచేటుగా మారింది. ప్రభుత్వ కార్యాలయాలలో విద్యుత్ నీటి వినియోగం తగ్గించాలని అధికారులు సీట్లో లేని సమయంలో లైట్లు ఏసీలు ఆపివేయాలని నీరు వృధా కాకుండా చూడాలని పేపర్లపై అంటించి పెడతారు కానీ అధికారులు సిబ్బంది పాటించారు వాళ్ల సొమ్ము కాదు కదా పోయేది ప్రజల సొమ్ము కనీసం అనుభవిస్తారా అంటే వృధా చేస్తారు. ఇలా ఉందు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అధికారులు సిబ్బంది. ఈ విషయమై జోనల్ కమిషనర్ స్పందిస్తారో లేక నేను ఇంతే అని వదిలేస్తారో వేచి చూడాలి.

## బీఆర్ఎస్ నేత షకీల్ అరెస్ట్

- శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అదుపులోకి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నారు. ఓ రోడ్డు ప్రమాదం కేసు నుంచి తన కుమారుడిని తప్పించే ప్రయత్నం చేసినందుకు షకీల్ పై పోలీసులు గతంలోనే వారెంట్ జారీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న షకీల్ దుబాయ్ వెళ్లిపోయి కొంతకాలంగా అక్కడే ఉంటున్నారు. తల్లి మరణించడంతో ఆమె అంత్యక్రియల్లో పాల్గొనేందుకు గురువారం ఉదయం హైదరాబాద్ విమానాశ్రయంలో దిగారు. షకీల్ భారత్ కు వస్తున్నారనే సమాచారంతో అప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. 2023లో షకీల్ కుమారుడు రహేల్ వేగంగా కారు నడుపుతూ ప్రగతి భవన్ ముందు ప్రమాదానికి కారణమయ్యాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేయగా.. తన కుమారుడిని తప్పించేందుకు షకీల్ పోలీసులను తప్పుదోవ పట్టించారు. వెంటనే కొడుకును దుబాయ్ పంపించేశారు. కొడుకును తప్పించేందుకు, దుబాయ్ పారిపోయేందుకు షకీల్ సహకరించారని పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో షకీల్ పైనా పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఈ విషయం తెలిసి షకీల్ కూడా దుబాయ్ పారిపోయారు. గత కొంతకాలంగా అక్కడే ఉంటున్నారు. తల్లి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు షకీల్ కు పోలీసులు అనుమతిచ్చారని, పోలీసుల సమక్షంలో ఆయన అంత్యక్రియలకు హాజరవుతారని సమాచారం. అంత్యక్రియలు పూర్తయ్యాక షకీల్ ను పోలీస్ స్టేషన్ కు తరలించనున్నట్లు తెలిసింది.

# ఫ్లోరా రెస్టారంట్, కేర్ ఆఫ్ కల్తీ ఐటమ్స్

- బ్రెడ్ , బట్టర్, బిస్కెట్స్ , కేకులు, ఐస్ క్రీమ్స్, బన్ అన్నీ కల్తీవే
- రుచి మారిందని అడిగితే దాడులు చేసే వైనం
- వినియోగదారులను అడ్డగోలుగా దోచుకుంటున్న హోటల్
- ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్న ఫ్లోరా బేకరీ కేఫ్
- పక్కా లేకుండా పోయిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు
- దాడులు మరిచిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

**సికింద్రాబాద్ ( ప్రశ్న న్యూస్ )** హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో అనేక పేరు మోసిన హోటళ్లు, రెస్టారెంట్లు కల్తీని నమ్ముకుని ప్రజల ఆరోగ్యాన్ని అమ్ముకుంటున్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు పత్తా లేకుండా పోయారు ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేయడంతో నాసిరకం ఆహారం అందించడంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది మన జిహెచ్ఎంసి. ఐఏఎస్ అధికారుల పాలనలో అస్తవ్యస్థంగా మారుతుంది. ఈ కోవకే చెందుతుంది బోయిగూడలోని ఫ్లోరా రెస్టారంట్, బేకరీ కేఫ్ ఇందులో బేకరీ ఐటమ్స్ అంతా కల్తీమయమే. ఇంట్లో, ఆఫీసులో ఏదైనా ఫంక్షన్ ఉందని బేకరి ఐటమ్స్ కొనుగోలు చేశారో , మీ పని అంతే. ఇక్కడ ఆహారం తిన్నవారు తర్వాత తమ పరిస్థితిని ఊహించలేని దుస్థితికి చేరుకుంటారని బేకరీ ఐటమ్స్ పైన ఎక్స్పైరీ డేట్ లేకపోవడం, ఎప్పుడు తయారు చేస్తున్నారో.? ఎలా తయారు చేస్తున్నారో.? అంతా ఆ భగవంతునికే తెలియాలి అధికారులు మాత్రం నెల నెల మామూలు తీసుకొని తనిఖీలు మరిచారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే స్థానికంగా కల్తీ అంశం జనాల్లోకి చేరింది. ఇక్కడ ఫుడ్ ఐటమ్స్ కొనుక్కుని తింటే తమ పరిస్థితి గురించి భయం వేస్తుందని ఇప్పటికే పలువురు వినియోగదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ అధికారులు, బేగంపేట సర్కిల్ ఫుడ్ ఇన్స్పెక్టర్ డిప్యూటీ కమిషనర్ స్పందించి ఇలాంటి కల్తీ హోటళ్ల పని పట్టాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడి రాష్ట్రంలో కల్తీ రహిత ఆహారం ప్రజలకు అందాలని నిత్యం కృషి చేస్తున్నారు. ఇందుకోసం ఫుడ్ సేఫ్టీ డిపార్ట్ మెంట్ కి ఆర్వీ కర్ణన్ ను కమిషనర్ గా నియమించారు. అయినప్పటికీ ఇలాంటి హోటళ్ల ఆగడాలను వారు నియంత్రించలేకపోతున్నారు. స్థానిక అధికారుల నుంచి సరైన చర్యలు లేకపోవడం వల్లే ఇలాంటి ఫ్లోరా రెస్టారంట్ రెచ్చిపోతూ ప్రజా ఆరోగ్యాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు అని ప్రజలు వాపోతున్నారు. దీనిపై స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో కల్తీపై ప్రజా ఉద్యమం తప్పదని , తాము రోడ్ల మీద ధర్నాలు చేయాల్సిన దుస్థితి వస్తుందన్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఇలాంటి హోటల్ లను సీజ్ చేస్తారో లేక చేతులు తడుపుకొని వెళతారు వేచి చూడాలి.







Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588